TGTEL/25/A3750

... నిజమే ...


# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1  సంచిక 54  నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ .  ఆదివారం 11 జనవరి 2026  వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

## ఆ రెండు పథకాలను ఈ నెల 12న ప్రారంభించనున్న సీఎం



**రంగారెడ్డి , జనవరి 10 (నిజాయితి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని మరో కీలక ముందడుగు వేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు, వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారుల అభ్యున్నతి కోసం రూపొందించిన 'భాల భరోసా' మరియు 'ప్రణామం' పథకాలను ఈ నెల 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించనున్నారు. సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టింది.దివ్యాంగుల సాధికారతకు రూ.50 కోట్ల కేటాయింపు దివ్యాంగుల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లను కేటాయించింది. ఇందులో భాగంగా రూ.43.22 కోట్ల విలువైన సహాయక పరికరాలను సుమారు 7 వేల మంది అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈ పరికరాల్లో రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, ల్యాప్‌టాప్‌లు, వినికిడి యంత్రాలు, మొబైల్ ఫోన్లు ఉన్నాయి.దివ్యాంగుల సహకార సంస్థ ఏర్పాటైన తర్వాత, ఒకే ఆర్థిక సంవత్సరంలో ఈ స్థాయిలో నిధులు కేటాయించడం ఇదే తొలిసారి కావడం విశేషంగా నిలుస్తోంది. దివ్యాంగులు స్వావలంబనతో జీవించేందుకు ఇది కీలకంగా దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రణామం వృద్ధుల కోసం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లు వృద్ధుల మానసిక ఉల్లాసం, భద్రత, సంరక్షణ లక్ష్యంగా 'ప్రణామం' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 37 మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, హన్మకొండ జిల్లాల్లో రెండేసి చొప్పున, మిగిలిన 29 జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసే ఈ డే కేర్ సెంటర్లలో లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, టీవీ, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్లు అందుబాటులో ఉంటాయి. లబ్ధిదారులకు ఉచితంగా స్నాక్స్‌తో పాటు వేడి భోజనం అందించనున్నారు. ప్రతి సెంటర్ ఏర్పాటు, నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.12.48 లక్షలు మంజూరు చేసింది.బాల భరోసా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఐదేళ్లలోపు చిన్నారుల్లో వైకల్యాలను ముందస్తుగా గుర్తించి, సమయానికి చికిత్స అందించాలనే లక్ష్యంతో 'బాల భరోసా' పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అంగన్‌వాడీ టీచర్లు పిల్లలకు ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహిస్తారు. సమస్యలు ఉన్నట్లు గుర్తించిన చిన్నారులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా ఆర్బీఎస్కే (=దీూఖ) ద్వారా వైద్య పరీక్షలకు పంపిస్తారు.అవసరమైన చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా శస్త్రచికిత్సలు, థెరపీ, పునరావాస సేవలు అందించనుంది. చిన్న వయసులోనే వైకల్యాలను గుర్తించి చికిత్స అందించడం ద్వారా వైకల్య రహిత తెలంగాణను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల కోసం రూపొందించిన ఈ రెండు పథకాలు రాష్ట్రంలో సామాజిక భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ కార్యక్రమాలు స్పష్టం చేస్తున్నాయి.

## హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి: భట్టి



**న్యూఢిల్లీ, జనవరి 10 (నిజాయితి) :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో రాష్ట్రాల ఆర్థిక మంత్రుల భేటీ ముగిసింది. ఈ ప్రీ బడ్జెట్ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని భట్టి కోరారు. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. "దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మర్చాలనే కేంద్ర లక్ష్యాన్ని అభినందిస్తున్నా. దేశ జీడిపిలో తెలంగాన వాటా 5.1 శాతం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాం. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. దేశ జీడిపిలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని అన్నారు.మౌలిక సదుపాయాల కల్పన కోసం పెట్టుబడి రేటును జీఎస్‌డిపిలో పెంచాలని భట్టి కోరారు. "పెట్టుబడి రేటును 37 శాతం నుంచి 50 శాతానికి జీఎస్‌డిపిలో పెంచాలి. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతం పెంచాలి. 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చి.. సహాయాన్ని రెట్టింపు చేయాలి. విద్య, వైద్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్ఆర్‌బిఎం నుంచి మినహాయించాలి. రాష్ట్రంలో వెయ్యికి పైగా కులాల వారీగా గురుకుల పాఠశాలలు ఉన్నాయి. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను' ఏర్పాటు చేస్తున్నాం. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం.. 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. 25 శాతం తగ్గించి.. రూ.2.21 లక్షల కోట్లను రాష్ట్రాలకు బదిలీ చేయాలి" అని అన్నారు."ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ 30 శాతమే అందుతోంది. ప్రాంతీయ రింగ్ రోడ్డు ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాం. హైదరాబాద్ మెట్రో రెండో దశపై త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులివ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలు మంజూరు చేయాలి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును జాతీయ హోదాతో గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ.14,100 కోట్లు కేటాయించాలి. రేడియల్ రోడ్ల కోసం రూ.45,000 కోట్లు కేటాయించాలి. హైదరాబాద్ మురుగు నీటి పారుదల ప్రణాళిక కోసం రూ.17,212 కోట్లు కేటాయించాలి. సహకార సమాఖ్య స్ఫూర్తితో ప్రతిపాదనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నా" అని భట్టి పేర్కొన్నారు.

## అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డి అరెస్టు



**అంబర్‌పేట, జనవరి 10 (నిజాయితి) :** అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డి అరెస్టు హైదరాబాద్‌లోని అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చోరీ కేసులో రికవరీ చేసిన సొమ్మును వాడుకున్న కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతను రిమాండ్‌లో ఉన్నట్లు సమాచారం. మరోవైపు సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చోరీ కేసులో రికవరీ చేసిన సొమ్మును వాడుకున్న కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతను రిమాండ్‌లో ఉన్నట్లు సమాచారం. మరోవైపు సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు కొనసాగుతోంది.అంబర్‌పేట ఎస్ఐ భానుప్రకాశ్‌కు సంబంధించిన 9 ఎంఎం సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ వ్యవహారం ఇప్పటికీ కొలిక్కి రాలేదు. విజయవాడలో ఓ లాడ్జిలో తాను చదువుకునే పుస్తకాల దగ్గర పెట్టుకున్నప్పుడు అది మిస్ అయిందంటూ ఎస్ఐ చెప్పడంతో హైదరాబాద్ పోలీసులు విజయవాడలోని లాడ్జి, అందులో పనిచేసే బాయ్స్, హోటల్ యజమానిని ప్రశ్నించారు. సీసీటీవీ ఫుటేజ్ కూడా పరిశీలించారు. తుపాకీకి సంబంధించిన ఆనవాళ్లు కనిపించలేదు.. అసలు ఆ తుపాకీ వ్యవహారమేంటో తమకు తెలియదని లాడ్జి యాజమాన్యం చెప్పినట్లు సమాచారం. బెట్టింగ్ బాబు భాను ప్రకాశ్ తన జల్సాల కోసం తుపాకీని అమ్మేశాడంటూ ఆయన బ్యాచ్‌మేట్స్ చెప్పుకుంటున్నారు.తాను ట్రైనింగ్ తీసుకునే సమయంలో కూడా విపరీతంగా బెట్టింగ్ ఆడేవాడని, ఆ తర్వాత తన ఇంట్లో బంగారం తీసుకొచ్చి కూడా బెట్టింగ్‌లో పెట్టాడని ఆయన సహచరులు చెప్పారు. ఏపీలో తనకు పీసీబీలో ఉద్యోగం వచ్చిన తరువాత అందులో జాయిన్ కావాలంటే ఇక్కడ ఎన్ఓసీ తీసుకోవాలని అందుకోసం ఇక్కడకు వచ్చి తన డ్రాలో చూసుకుని రివాల్వర్ కనిపించడం లేదని చెప్పడం, ఆ తర్వాత తన వెంటనే తీసుకెళ్లి తుపాకీని విజయవాడ లాడ్జి మరిచిపోయినట్లు చెప్పడం.. ఇలా పొంతన లేని మాటలతో కాలయాపన చేస్తున్నారు.. టాస్క్‌ఫోర్స్‌ను ఉరికిస్తున్నారు తప్ప అసలు రహస్యం ఇప్పటికీ భానుప్రకాశ్ నోటివెంట బయటకు రావడం లేదు. ఇప్పటికే ఆ తుపాకీ ఎన్ని చేతులు మారిందనేది ప్రస్తుతం పోలీస్‌శాఖలో చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా తుపాకీ కుదువ పెట్టి మొదట్లో ఐదు లక్షలు తెచ్చుకున్న తర్వాత మళ్లీ పైసల కోసం వెళ్తే అది అమ్మేస్తానని చెప్పడంతో ఆ తుపాకీని రాయలసీమ గ్యాంగ్స్‌కు అమ్మేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో ఎంత నిజముందో తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నించినా చిన్న క్లూ కూడా దొరకడం లేదని ఓ సీనియర్ ఆఫీసర్ చెప్పారు. అసలు సర్వీస్ రివాల్వర్ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ పోలీసులే మాట్లాడుకుంటున్నారు. మరోవైపు సస్పెన్షన్‌కు గురైన అధికారుల నుంచి సర్వీస్ గన్స్ స్వాధీనం చేసుకోవడం లేదని తెలుస్తుంది. 9ఎంఎం పిస్టల్‌కు సంబంధించి బుల్లెట్లు కూడా బయట దొరకవని పోలీసులు అనుకుంటున్నారు. ఏదేమైనా గన్ మిస్సింగ్ వ్యవహారం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది.

## హరీష్ రావు బాధపడకు అలా చేయడంలేదు: పొన్నం



**హుస్నాబాద్, జనవరి 10 (నిజాయితి) :** సిద్దిపేట జిల్లాను తొలగిస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తాంటే తాను ఊరుకోనని హరీష్ రావు హెచ్చరించిన సందర్భంగా పొన్నం కౌంటర్ ఇచ్చారు. కెసిఆర్ ప్రభుత్వంలో జిల్లాల విభజన శాస్త్రీయంగా జరగలేదని, హుస్నాబాద్ మండల ప్రజలు సిద్దిపేటలో ఉండాలను కోవడం లేదని, కరీంనగర్ జిల్లాలో కలపాలని కోరుతున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా జిల్లాల విభజన చేశారని, ప్రజల నుంచి వినతులు కూడా పట్టించుకోలేదన్నారు. పలు జిల్లాల హద్దులు మారుతాయని జిల్లాల పేర్లు మారవని స్పష్టం చేశారు. ప్రజల బలమైన ఆకాంక్షల మేరకే జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరుగుతుందని పొన్నం స్పష్టం చేశారు. ఆందోళనతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేయవద్దని హరీష్‌రావుకు పొన్నం చురకలంటించారు. సిద్దిపేట జిల్లా రద్దు చేస్తామంటే ఊరుకోమని, తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోపం సిద్దిపేట జిల్లా చూపించడం సరికాదని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## మన విలువను గుర్తించని చోట ఉండటం ! మనల్ని మనమే అవమానించుకోవడం !!

మనలను గౌరవించని వారికి దూరంగా ఉండటం, మనకు మనం ఇచ్చుకునే గౌరవం. మన మాటకు స్పందన లేని సంబంధాలను వదలడం, మన భావాలకు మనమిచ్చే రక్షణ.

జీవితం ఇచ్చిన సూత్రం ప్రకారం మనసు ఉన్నచోట ప్రేమ ఇవ్వండి, విలువ ఉన్నచోట గౌరవం ఇవ్వండి, స్పందన ఉన్నచోట సంబంధం కొనసాగించండి, ఇవి లేని చోట మాత్రం నిశ్శబ్దంగా తప్పుకోండి.

ఎందుకంటే మీ మౌనం కూడ ఒక సందేశమే... "మనల్ని పట్టించుకోని వారికి దూరంగా ఉండటం, ఆత్మగౌరవం మాత్రమే.... అహంకారం కాదు" అది మన ఆత్మ రక్షణ!

శుభోదయం

మీ నక్క యాదగిరి

## విజయవంతమైన ఉచిత మెడికల్ క్యాంపు

### 265 రోగులకు అన్ని రకాల పరీక్షలు - ఉచిత మందుల పంపిణీ



**లింగాల, జనవరి 10 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సురక్ష పీపుల్ హాస్పిటల్స్ సహకారంతో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క క్యాంపులో 265 పైగా రోగులు వచ్చారు వీరికి అన్ని రకాల రోగులకుఉచిత మందుల పంపిణీచేశారుఈ యొక్క కార్యక్రమంలోడాక్టర్ సిఏ చైతన్య ఎంఎస్ జనరల్. సర్జన్‌డాక్టర్ టి కిరణ్మయి ఎంబిబిఎస్ సురక్ష హాస్పిటల్ ఆర్ జ్ఞానేశ్వర్ ల్యాబ్ టెక్నీషియన్ కే బాలరాజ్ ఫార్మసీ ఎం జ్యోతి సిస్టర్ ఎం సీతారాం. పిఆర్ఓ ఎం దశరథం. పిఆర్ఓ మరియుహ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి శివశంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దార్ల కాశన్న మరియు గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మబుడ్డయ్య మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు ఇతరులు పాల్గొనడం జరిగింది.

# స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన : గుండా మనోహర్

## ఎంపికైన 150 మంది విద్యార్థులకు 50 రోజుల రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ

**మహబూబ్‌నగర్, జనవరి 10 (నిజాయితి) :** మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల ప్రభుత్వ పాఠశాలల నుండి 750 మంది విద్యార్థుల హాజరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి ఉన్నత విద్యా అవకాశాలు అందించాలనే దృఢ సంకల్పంతో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన లభించిందని మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి స్వంత నిధులతో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక శిక్షణ శిబిరానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడం కోసం ఈ అర్హత (స్క్రీనింగ్) పరీక్షను నిర్వహించినట్లు ఆయన వివరించారు. అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి, 50 రోజులపాటు పూర్తిస్థాయి రెసిడెన్షియల్ విధానంలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు, వారికి మంచి పౌష్టికాహారం, వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని స్థానిక మాడ్రన్ స్కూల్‌లో ఈ స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించగా, విద్యార్థుల నుంచి విశేష స్పందన



లభించిందని గుండా మనోహర్ పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు చొప్పున మొత్తం 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న పోటీ సామర్థ్యం, ప్రతిభకు స్పష్టమైన నిదర్శనమని ఆయన అన్నారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందితే జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించగలరనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, వారికి మరింత లోతైన, లక్ష్యోన్నతమైన శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన 150 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా, 50 రోజులపాటు పూర్తి రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ప్రత్యేకంగా రూపొందించిన అకడమిక్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన విద్యావాతావరణం కల్పించడంతో పాటు, గణితం, సైన్స్, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఐఐటి లో సీటు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక సమానత్వం పెంపొందడంతో పాటు, మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని గుండా మనోహర్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలన్న ఆలోచన గౌరవ ఎమ్మెల్యే గారికి ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని రెండవ పట్టణ సీఐ జియాయుద్దీన్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షను వందేమాతరం ఫౌండేషన్ కో–ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సొంబూపాల్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# తాటికొండ నర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు

**మహబూబ్‌నగర్, జనవరి 10 (నిజాయితి)** అఖిల భారత యాదవ మహాసభ మహబూబ్‌నగర్ పట్టణ శాఖ అధ్యక్షులు యువనేత తాటికొండ నరసింహ యాదవ్‌కు నేడు క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ సెక్రటరీ వినోద్ కుమార్ శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ముడా చైర్మన్ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ అబ్దుల్ సిరాజ్ ఖాద్రి, రాకేష్ పటేల్, ఏసుదాస్, రామకృష్ణ, పెదగొల్ల శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తాటికొండ నరసింహ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిజేశారు.



# మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నూతనంగా నిర్మించిన రోడ్లు, డ్రైనేజీ పనులను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మౌలిక వసతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన జీవన విధానం కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వంటి కీలక పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరం రైతుల కోరిక మేరకు సంద్రైపల్లి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులకు ఎమ్మెల్యే గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు రవాణా ఇబ్బందులు తొలగించేలా తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శ్రీనివాసులు, నిజాం, తీగల సునేంద్ర, బచ్చన్న యాదవ్ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# 12వ రోజు రైతుల ధర్నా

**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో 12వ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సోషలిస్టు కూటమి రాష్ట్ర కార్యదర్శి జిలకర బాలస్వామి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కొన్ని ప్రాజెక్టులు నిర్మాణం చేశారు ఏదుల రిజర్వాయర్‌తో పాటు కొన్ని కాలువలు గత ప్రభుత్వంలో నిర్మించారు. గతంలో ఉన్న ప్రాజెక్టులకు కొంత మరమ్మతులు చేస్తే గొల్లపెల్లి చీర్కపల్లి పరిసర గ్రామాలకు నీరందుతుంది. ఇక్కడ మరమ్మతులు చేయకుండా కొత్త ప్రాజెక్టులు వద్దని గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష పోరాట సమితి ఈధర్నా ఉద్దేశం జంట గ్రామాల ప్రజలు వివిధ పార్టీల నాయకులు మేధావులు రైతులు కలిసి గొల్లపెల్లి చీర్కపల్లి రిజర్వాయర్ను ఆపాలని కోరుతున్నారు మన భూములను కాపాడుకోవాలని ఈ యొక్క ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు



తెలంగాణ సోషలిస్టు కూటమి రాష్ట్ర కార్యదర్శి జిలకర బాలస్వామి బహుజన రిపబ్లికాన్ సోషలిస్టు పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి నరికే నరేందర్ ఈ ప్రాంతం వాసులు దొడ్ల రాములు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రాములు తలారి కురుమయ్య బి ఆర్ ఎస్ నాయకులు అబ్దుల్ మహమూద్ బి ఆర్ ఎస్ నాయకులు జెట్టి రాములు సిపిఐ పార్టీ నాయకులు గడ్డి గోపుల మహేష్ సిపిఎం నాయకులు జెట్టి కురుమయ్య సిపిఐ నాయకులు బంకల జానయ్య బి ఆర్ ఎస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఈరోజు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మీరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదు.. కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వం

- ఒక వైపు రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రకటిస్తున్నారు.
- మరో వైపు మాకు ఓటు వేయలేదు మీ చెక్కులు ఇవ్వం అని పజ్రలను ఇబ్బందులకు గురిచేస్తున్న గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు
- మధ్యలో నలిగి పోతున్న కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు

**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** మీరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయలేదు.. కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వం అని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు నాగర్‌కర్నూల్ మండలం గన్యాగుల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గోపాల్‌రెడ్డి దౌర్జన్యం కళ్యాణలక్ష్మి చెక్కులు వచ్చాయి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు రావాలంటూ లబ్ధిదారులకు ఫోన్లు చేసిన రెవిన్యూ అధికారులు లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వకముందే సంతకాలు తీసుకున్న రెవిన్యూ సిబ్బంది ముగ్గురు లబ్ధిదారుల చెక్కులు ఎమ్మెల్యేతో ఇప్పించకుండా తన వద్దే పెట్టుకున్న గన్యాగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గోపాల్ రెడ్డి మీరు మాకు ఓట్లు వేయలేదు మీకు చెక్కులు ఇవ్వను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ కాంగ్రెస్ నేత గోపాల్ రెడ్డి బెదిరించాడంటూ లబ్ధిదారుల ఆరోపణ ఎమ్మెల్యేను అడిగితే గోపాల్ రెడ్డి వద్ద తీసుకుంటంటూ సూచన మా చెక్కులు మాకు ఇవ్వకుండా బయటి వ్యక్తికి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితుల డిమాండ్ బీఆర్ఎస్ పార్టీ వాళ్లంటూ మాకు చెక్కులు ఇవ్వడం లేదని బాధితుల ఆరోపణ..




# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణపై మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామమాలలో ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలి

## - డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్




**మహబూబ్‌నగర్, జనవరి 10 (నిజాయితి) :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణపై మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామమాలలో ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలని మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఉపాధి ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరున ప్రారంభించిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఇష్టానుసారంగా మార్పులు చేర్పులు చేయడం మాత్రమే కాకుండా మహాత్మా గాంధీని మత్య చేసిన దేశద్రోహి గాడ్సే ముద్దు పేరైన రామ్‌జి పేరుతో ముందుకు తీసుకుని వచ్చిన కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం నిజ స్వరూపం బట్ట బయటలయ్యిందని దుయ్యబట్టారు. కార్మిక వ్యతిరేక చట్టాలను ఆర్డినెన్సులుగా తెచ్చిన బిజేపి ప్రభుత్వం కేవలం కార్పోరేటు సంస్థల చేతిలో కీలుబొమ్మ మాత్రమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సత్తూరి, చంద్రకుమార్ గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం నాయక్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్, డి. దుష్యంత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ కాజా అజ్మతుల్లా, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవేజ్,మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, ఐఎన్‌టియూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# జాతీయస్థాయికి ఎంపికైన పెద్దపల్లి విద్యార్థిని



**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** కామారెడ్డి జిల్లాలో జనవరి 7 నుంచి 9 వరకు మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి జెడ్పీహెచ్ఎస్ పెద్దపల్లి పాఠశాల విద్యార్థిని ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. గైడ్ టీచర్ చాంద్ పాషా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని పెద్దపల్లి గీతామాధురి చాలా సులభంగా , ఎలాంటి శ్రమ లేకుండా, తక్కువ ఖర్చుతో యూరియా, డి ఏ పి మరియు పొటాష్ వంటి ఎరువులను మొక్కజొన్న, పత్తి ,మిరప వంటి మెట్ట పంటలకు అందించే ఆటోమేటెడ్ ఫర్టిలైజర్ అనే పరికరాన్ని తయారు చేసింది. ఎమ్మెల్సీ అంజి రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం ,జ్ఞాపికను అందుకున్నారు. ఫిబ్రవరిలో జాతీయస్థాయిలో ఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి లోనూ ఎంపిక కావాలని జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ కుమార్ , జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ , ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ..గైడ్ టీచర్ మరియు విద్యార్థిని అభినందించారు.



# ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు



**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** ఈశ్వర్ కాలనీ సిండికేట్ ఆధ్వర్యంలో శనివారం తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాల్లో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలతో పాటు మరియు గేమ్స్ నిర్వహించి ప్రైజులు ప్రధానం చేశారు కాలనీ వాసులు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క పండగను నిర్వహించేలా కృషి చేస్తామని తెలిపారు కాలనీ వాసులైన నలుగురు సర్పంచులను ఘనంగా సన్మానించడం జరిగింది.

# లెక్చరర్లు తిట్టడంతో ఇంటర్ విద్యార్థినికి బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స పొందుతూ మృతి

**అసభ్య పదజాలంతో దూషించిన అధ్యాపకులు**

**తీవ్ర మానసిక ఒత్తిడికి గురై స్పృహ తప్పి పడిపోయిన బాలిక**

**మెదడులో రక్తం గడ్డకట్టడంతో మృతి చెందినట్లు నిర్ధారించిన వైద్యులు**

**కళాశాల ఎదుట విద్యార్థులు, కుటుంబ సభ్యుల ఆందోళన**

**హైదరాబాద్, జనవరి 10 (నిజాయితి) :** పరీక్షకు ఆలస్యంగా వచ్చిందన్న కారణంతో లెక్చరర్లు చేసిన అవమానం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. హైదరాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని ఎం.ఆర్.ఎం.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వర్షిణి అధ్యాపకుల వేధింపులతో మనస్తాపానికి గురైంది. ఈ ఒత్తిడి కారణంగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మరణించింది. మల్కాజిగిరికి చెందిన కార్పెంటర్ నర్సింగ్ రావు కుమార్తె అయిన వర్షిణి బస్సు ఆలస్యం కావడం వల్ల గురువారం నాటి ప్రీ-ఫైనల్ పరీక్షకు గంట ఆలస్యంగా హాజరైంది.ఆంధ్రప్రదేశ్తెలంగాణ వార్తలు లెక్చరర్లు తిట్టడంతో ఇంటర్ విద్యార్థినికి బ్రెయిన్ స్ట్రోక్.. చికిత్స పొందుతూ మృతి పరీక్షకు ఆలస్యంగా వచ్చిందని అసభ్య పదజాలంతో దూషించిన అధ్యాపకులుతీవ్ర మానసిక ఒత్తిడికి గురై స్పృహ తప్పి పడిపోయిన బాలికమెదడులో రక్తం గడ్డకట్టడంతో మృతి చెందినట్లు నిర్ధారించిన వైద్యులుకళాశాల ఎదుట విద్యార్థులు, కుటుంబ సభ్యుల ఆందోళనపరీక్షకు ఆలస్యంగా వచ్చిందన్న కారణంతో లెక్చరర్లు చేసిన అవమానం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. హైదరాబాద్ వెస్ట్ మారేడుపల్లిలోని ఎం.ఆర్.ఎం.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వర్షిణి అధ్యాపకుల వేధింపులతో మనస్తాపానికి గురైంది. ఈ ఒత్తిడి కారణంగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మరణించింది. మల్కాజిగిరికి చెందిన కార్పెంటర్ నర్సింగ్ రావు కుమార్తె అయిన వర్షిణి బస్సు ఆలస్యం కావడం వల్ల గురువారం నాటి ప్రీ-ఫైనల్ పరీక్షకు గంట ఆలస్యంగా హాజరైంది.ఆలస్యంగా వచ్చిన వర్షిణిపై ఫిజిక్స్, ఇంగ్లిష్ లెక్చరర్లు లక్ష్మి, మధుర ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరి ముందు ఆమెను అసభ్య పదజాలంతో దూషించారు. పరీక్ష ముగిసిన అనంతరం ఇంటికి వెళ్లిన వర్షిణి జరిగిన విషయాన్ని తల్లికి చెప్పి కన్నీరు పెట్టుకుంది. తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ కొద్దిసేపటికే స్పృహ తప్పి పడిపోయింది. తల్లిదండ్రులు ఆమెను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా, సీటీ స్కాన్ పరీక్షల అనంతరం మెదడులో రక్తం గడ్డకట్టడం (బ్రెయిన్ స్ట్రోక్) వల్లే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తేల్చారు. వర్షిణి మరణానికి కారణమైన లెక్చరర్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. అంబులెన్స్‌లో మృతదేహాన్ని కళాశాల ప్రాంగణానికి తీసుకొచ్చి నిరసన తెలిపారు. సదరు లెక్చరర్లు నిరంతరం విద్యార్థులను దుర్భాషలాడుతుంటారని తోటి విద్యార్థులు మండిపడ్డారు. ఉద్రిక్త పరిస్థితుల నడుమ పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై స్పందించిన ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, విద్యార్థిని పట్ల లెక్చరర్ల ప్రవర్తన తన దృష్టికి రాలేదని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నూతనంగా నిర్మించిన రోడ్లు, డ్రైనేజీ పనులను మన ప్రియతమ నేత నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో మౌలిక వసతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన జీవన విధానం కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వంటి కీలక పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.అనంతరం రైతుల కోరిక మేరకు సంధైపల్లి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులకు ఎమ్మెల్యే గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు రవాణా ఇబ్బందులు తొలగించేలా తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శ్రీనివాసులు, నిజాం, తీగల సునేంద్ర, బచ్చన్న యాదవ్ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ధరూర్ విద్యార్థిని



**ధరూర్, జనవరి 10 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ జై శ్రీనివాస్ రెడ్డి కూతురు యుక్త శ్రీ గురువారం కామారెడ్డి లో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సులో రైతులకు ఉపయోగపడే స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టు తయారు చేసి ప్రదర్శించి జాతీయస్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైంది

# కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే




**నాగర్‌కర్నూల్, జనవరి 10 (నిజాయితి) :** శనివారం జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మండలం, తిమ్మాజిపేట మండలం సమందించిన కుటుంబలకి కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ , కుటుంబలకి జవీ=ఖీ చెక్కుల పంపిణీ చేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే ణతీ. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి మా ప్రభుత్వం సంక్షేమ పరిపాలనకు నిదర్శనం. పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదు. ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు, ప్రతి అమ్మాయి జీవితాన్ని వెలుగులు నింపేలా చేయడం మా లక్ష్యం. మా ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ప్రధానం. అందుకే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలను అందించే బాధ్యత అధికారులదే. ఎవరైనా పథకానికి దూరంగా ఉంటే, వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి సమస్య వచ్చినా, మీ ఎమ్మెల్యేగా నేను మీకు అండగా ఉంటాను.” అని పేర్కొన్నారు..ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు..ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,సర్పంచ్ లు ,స్థానిక మాజీ కౌన్సిలర్స్,ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# కేసరి సముద్రంలో గుర్తు తెలియని మహిళ శవం



**ఖమ్మం, జనవరి 7 (నిజాయితి) :** చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద శనివారం సాయంత్రం 50 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా మృతదేహం గుర్తించారు. స్థానికులు నీటిలో తేలియాడుతున్న మహిళ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సాయంత్రం మహిళా మృతదేహాన్ని బయటకు తీశారు. ఆమె ఒంటిపై ఆకుపచ్చ చీర, చాక్లెట్ కలర్ జాకెట్ ధరించి ఉంది. మృతదేహాన్ని జనరల్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఎవరైనా మృతురాలిని గుర్తిస్తే నాగర్కర్నూల్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# అచ్చంపేటలో బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమం



**అచ్చంపేట, జనవరి 10 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమం అచ్చంపేట పట్టణంలోని లోటస్ ఫంక్షనల్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్చార్జి రాజు మాట్లాడుతూ అచ్చంపేట మరియు నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలో రాబోయే అన్ని మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి విజయ ఢంఖ మోగిస్తోంది” అని జిల్లా ఇంచార్జ్ రాజు తెలిపారు . బూత్ కమిటీలను పటిష్టంగా నిర్మించి నట్లయితే బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అందుకే బూత్ కమిటీల నిర్మాణ ‾అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ చారి, సోలంకి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చంద్రకళ మరియు వరికుప్పల ఆంజనేయులు నాగర్‌కర్నూల్ జిల్లా లోని మండల అధ్యక్షులు మరియు బూత్ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఆదివారం,
జనవరి 11, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## అనారోగ్యంతో మృతి చెందిన పదవ తరగతి విద్యార్థి...
## పరామర్శించిన కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు



**హుస్నాబాద్, జనవరి 10 (నిజాయితి) :** హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం, కోహెడ మండలం సముద్రాల గ్రామంలో పదవ తరగతి చదువుతున్న ఎనగందుల అరవింద్ స్వామి అనారోగ్యంతో గత పదిరోజుల క్రితం మృతి చెందగా ఈరోజు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... చదువు లో చాలా చురుకుగా ఉన్నా అరవింద్ ఆకస్మికంగా అనారోగ్యంతో చనిపోవడం కుటుంబ సభ్యులకు తీరని లోటని పుట్టెడు దు'ఖంలో ఉన్నా తల్లీ సరితను ఓదార్చారు. ఒక్కగాను ఒక్క కుమారుడు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం అని రాజు భాధను వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు సంగేమ్ శ్రీధర్ నాయి, ఎనగందుల అరవింద్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మహిళ దారుణ హత్య

**హుస్నాబాద్, జనవరి 10 (నిజాయితి) :** ఖమ్మంలో మహిళ దారుణ హత్యఖమ్మం కస్బాబజారులో ఘటన హతురాలు భద్రాచలానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడి భార్య ప్రమీలగా గుర్తింపుశ్రావణ్ వేధింపులకు గురి చేస్తున్నాడని గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రమీల కుటుంబ సభ్యులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులుఖమ్మం నగరంలో గత రాత్రి ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. కస్బాబజార్‌లోని ఓ మాల్ పక్క సందులో సుమారు 35 ఏళ్ల వయసున్న మహిళ రక్తపు మడుగులో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఖమ్మం ఒకటో పట్టణ ఎస్ఐ మౌలానా ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. హతురాలు భద్రాచలానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడి భార్య ప్రమీలగా గుర్తించారు. పిల్లలు లేకపోవడంతో గత కొన్నేళ్లుగా భార్యాభర్తలు వేర్వేరుగా జీవిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ప్రమీలను భర్త స్నేహితుడు శ్రావణ్ కొద్దినెలలుగా వేధిస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. నెల క్రితం భద్రాచలంలో శ్రావణ్‌పై ప్రమీల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.తనకు సహకరించకపోవడమే కాకుండా తనపై కేసు పెట్టిందన్న కోపంతో శ్రావణ్ ఈ ఘతకానికి పాల్పడి ఉండవచ్చన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా ప్రసాద్ కుమార్



**శంషాబాద్, జనవరి 10 (నిజాయితి) :** శంషాబాదులో జరిగిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44వ రాష్ట్ర మహాసభల్లో పాలమూరు విభాగ్, నాగర్ కర్నూలు జిల్లా కు చెందిన సింగరాజు ప్రసాద్ కుమార్ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనరుగా ఎన్నికయాడు. నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షడు రావుల క్రిష్ణ ప్రకటించారు. ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీకి చెందిన విద్యార్థి నాయకుడు సింగరాజు ప్రసాద్ కుమార్ కి రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమితులు కావడం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా ఏబీవీపీ నాయకులు శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ నగర కార్యదర్శి ,విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ గా, నాగర్ కర్నూల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, విద్యారంగ సమస్యల సోషల్ మీడియా వేదికపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానన్నారు. బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏబీవీపీ బలోపేతానికి శాయ శక్తుల తగిన కృషి చేస్తానని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు ఫజల్ మృతి...



**హైదరాబాద్, జనవరి 10 (నిజాయితి) :** సీనియర్ జర్నలిస్టు ఫజల్ మృతిడషాక్ అయిన మిత్రులుసీనియర్ జర్నలిస్ట్ ఎందరికో ఆదర్శప్రాయుడు ,జర్నలిజం లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న ఫజల్ ఉల్ రహ్మాన్ మృతికి పాత్రికేయలోకం దిగ్భ్రాంతికి గురైంది ..ఇటీవల వరకు ఆరోగ్యంగా ,హుషారుగా కనిపించిన ఫజల్ మాయదారి క్యాన్సర్ తో మృతి చెందడంపై జర్నలిస్ట్ సమాజాన్ని ఒక్కసారిగా ఉలిక్కి పడేట్లుగా చేసింది .ఎంతో అనుభవం,ఎంతో మందికి జర్నలిస్టులకు పాఠాలు నేర్పిన ఫజల్ మృతి జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు డసీనియర్ జర్నలిస్టు ఫజల్ ఉల్ రహ్మాన్(65) అకాల మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టియుడబ్లూజె) ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తుంది. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, సాక్షి, దిశ తదితర పత్రికలలో వివిధ హోదాల్లో దాదాపు 38 సంవత్సరాలకు పైగా పనిచేసి, ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా 'ప్రతిపక్షం' డిజిటల్ దినపత్రికను నిర్వహిస్తున్న ఫజల్ హఠాత్తుగా క్యాన్సర్ కాటుకు గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీయుడబ్ల్యూజే కు, ప్రత్యేక రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే సంఘాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరనీయం. ఫజల్ స్వస్థలం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్. వారం రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన ఫజల్ కు మెరుగైన చికిత్స అందేలా ఏంతో కృషి చేసాం. అయినా ఫలితం దక్కలేదు. గత కొంతకాలంగా ఆర్థిక కష్టాలను అనుభవిస్తున్న ఫజల్ ఉల్ రహ్మాన్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా సహాయం అందేలా కృషి చేస్తుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కె .విరాహత్ అలీ , కె .రామనారాయణలు తెలిపారు ..ఫజల్ మృతి చెందారన్న విషాదకర వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ నిమ్స్ లో ఉన్న మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు .కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు ..ఫజల్ మృతి పట్ల మీడియా అకాడమీ చైర్మన్ ,ఐజేయూ అధ్యక్షులు కె .శ్రీనివాస్ రెడ్డి ,ఐజేయూ స్టీరింగు కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ ,ఎం ఏ మాజీద్ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు కె .సత్యనారాయణ ,నగునూరి శేఖర్ ,స్టీరింగ్ కమిటీ సభ్యులు మజీద్ ,టీయూడబ్ల్యూజే డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె .రాములు , కార్యదర్శులు , వి .యాదగిరి , కె .శ్రీకాంత్ రెడ్డి ,కోశాధికారి ఎం .వెంకటరెడ్డి తదితరులు సంతాపం తెలిపారు .

## సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ..
## ఘనంగా స్వాభిమాన్ పర్వ్ వేడుకలు



**సోమనాథ్, జనవరి 10 (నిజాయితి) :** ప్రధాని నరేంద్ర మోదీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొన్నారు. 1026లో సోమనాథ్ ఆలయంపై దాడికి వెయ్యేళ్లు, పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తయ్యాయి. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌తో భేటీ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లోని చారిత్రక సోమనాథ్ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' వేడుకల్లో పాల్గొనేందుకు ఆయన వచ్చారు. ప్రధాని రాకతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విమానాశ్రయం నుంచి ఆలయం వరకు రోడ్డుకి ఇరువైపులా వేలాది మంది ప్రజలు బారులు తీరి మోదీకి ఘన స్వాగతం పలికారు. 'మోదీ.. మోదీ' నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఆలయంలోకి వెళ్లిన ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయ్యి సంవత్సరాల క్రితం 1026లో సోమనాథ్ ఆలయంపై జరిగిన తొలి దాడిని, ఆ తర్వాత ఆలయం తట్టుకుని నిలబడిన తీరును గుర్తుచేసుకుంటూ ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. భారతీయ నాగరికత ధైర్యానికి ప్రతీక అయిన సోమనాథ్ గడ్డపై ఉండటం తన అదృష్టమని మోదీ ట్వీట్ చేశారు. ఈ పర్యటన తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు.

## రాజాసాబ్ టికెట్ల రేట్ల పెంపుతో నాకెలాంటి సంబంధం లేదు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**రంగారెడ్డి, జనవరి 10 (నిజాయితి) :** సినిమా టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుమతి ఇవ్వలేదని, పరిశ్రమ ఫైళ్లేవీ తన వద్దకు రాలేదని స్పష్టం చేశారు. తెలంగాణలో సినిమా టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోల వ్యవహారంపై సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి కానుకగా విడుదలైన 'రాజాసాబ్' చిత్రంతో పాటు ఇతర సినిమాల టికెట్ల రేట్ల పెంపునకు తాను ఎలాంటి అనుమతి ఇవ్వలేదని తేల్చిచెప్పారు. ఈ వ్యవహారంతో తనకు ఏమాత్రం సంబంధం లేదని, అసలు సినీ పరిశ్రమకు సంబంధించిన ఫైళ్లేవీ తన వద్దకు రావడం లేదని స్పష్టం చేశారు. పుష్ప 2 ఘటన తరువాత ఫైల్స్ నా దాకా రావడం లేదుప్రస్తుతం విడుదలవుతున్న 'రాజాసాబ్' సహా సంక్రాంతి సినిమాలకు సంబంధించిన ఏ దస్త్రం (ఫైల్) తన పరిశీలనకు రాలేదని మంత్రి స్పష్టం చేశారు. రేట్ల పెంపు కోసం దరఖాస్తులు కూడా పెట్టుకోవద్దని తానే స్వయంగా చెబుతున్నానని తెలిపారు. తన కార్యాలయానికి సినీ పెద్దలు ఎవరూ రావడం లేదని, తాను ఎవరినీ కలవడం లేదని చెప్పారు. పరిశ్రమలో కేవలం పేద కార్మికులు, కళాకారుల సమస్యలు ఉంటేనే జోక్యం చేసుకుంటానని, వాణిజ్యపరమైన టికెట్ రేట్ల అంశాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు వెల్లడించారు. ఇకపై తన పూర్తి సమయం నల్గొండ జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే కేటాయిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. తన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. సినిమా టికెట్ల రేట్లు, అదనపు షోల గొడవలతో తనకు సంబంధం లేదని పునరుద్ఘాటించారు. తాజా వివాదాలను తనకు ఆపాదించడం సరికాదని, ఈ విషయంలో తన వైఖరి చాలా స్పష్టంగా ఉందని, ఇండస్ట్రీ వ్యవహారాలను పక్కన పెట్టానని ఆయన తేల్చిచెప్పారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులిస్తాం : మంత్రి పొంగులేటి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 10 (నిజాయితి) :** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీపై స్పష్టత ఇచ్చారు. అనర్హులే తొలగింపు, అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, కేవలం అనర్హుల ఏరివేత మాత్రమే ఉంటుందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కార్డుల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన కొట్టిపారేశారు. శనివారం సచివాలయంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన జర్నలిజం వృత్తికి కళంకం తెచ్చేలా అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీవో 252లో ఉన్న చిన్నపాటి లోటుపాట్లను సవరించి, అర్హత ఉన్న ప్రతి విలేకరిని గుర్తించేలా పకడ్బందీ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారి నుంచి డెస్క్ జర్నలిస్టుల వరకు అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

**డెస్క్ జర్నలిస్టులకు సమాన న్యాయం**

ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ పలు కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో డెస్క్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని కోరారు. బస్ పాస్‌లు సహా ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు రిపోర్టర్లతో సమానంగా డెస్క్ సిబ్బందికి కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. జీవోలో ఇందుకు సంబంధించిన స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే కేబుల్ టీవీ ఛానెల్స్ విషయంలో ఉన్న అస్పష్టతను తొలగించాలన్నారు. ఉర్దూ రాష్ట్ర అధికార భాష అయినందున, ఇతర భాషల పత్రికల సర్క్యులేషన్, గ్రేడింగ్‌తో పోల్చకుండా ప్రత్యేక కేటగిరీ కింద పరిగణించాలని సూచించారు. ఉర్దూ పత్రికలు విస్తృతంగా ఉన్న ప్రాంతాల్లో జిల్లా, మండల స్థాయి విలేకరులకు కార్డులు మంజూరు చేసేలా నిబంధనలు సవరించాలని కోరారు.

## ఒలింపిక్ క్రీడకు మొదటి అడుగు.. 18 ఏళ్లలోపువారికి ఫ్రీ ఆర్చరీ క్యాంప్..!



**మహబూబాబాద్, జనవరి 10 (నిజాయితి) :** మహబూబాబాద్‌లో ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ జనవరి 11-18 వరకు 18 ఏళ్ల లోపు విద్యార్థులకు ఉచిత ఆర్చరీ శిక్షణ శిబిరం నిర్వహించనుంది. విల్లు బాణంతో లక్ష్యాన్ని ఛేదించే ఆర్చరీ క్రీడ ప్రాచీన కాలంలో యుద్ధ విద్యగా, వేట కళగా ప్రాచుర్యం పొందగా, నేటి రోజుల్లో అంతర్జాతీయ స్థాయి క్రీడగా గుర్తింపు పొందింది. పురాణ గాథల్లో రాముడు, అర్జునుడు వంటి మహావీరులు ఈ ధనుర్విద్యలో అగ్రగాములుగా నిలిచిన సంగతి తెలిసిందే. భారతీయ సంప్రదాయంలో 'ధనుర్వేదం'గా పేరుగాంచిన ఈ కళ, శారీరక బలం కంటే మానసిక స్థైర్యం, ఏకాగ్రత, క్రమశిక్షణపై ఎక్కువగా ఆధారపడుతుంది. ఆర్చరీ ప్రత్యేకత దాని కచ్చితత్వం, సహనం, మానసిక నియంత్రణలోనే ఉంది. బాణాన్ని లక్ష్యానికి గురిపెట్టే ప్రతి క్షణం ఆటగాడి దృష్టి, శ్వాస నియంత్రణ, శారీరక సమన్వయం కీలకంగా మారతాయి. అందుకే ఈ క్రీడ పిల్లల వ్యక్తిత్వ వికాసానికి, ఒత్తిడిని తగ్గించేందుకు, ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. ప్రాచీన వేట నైపుణ్యం నుంచి ఒలింపిక్ స్థాయి క్రీడగా ఎదిగిన ఆర్చరీ, నేటి యువతకు బంగారు భవిష్యత్తు దారి చూపుతోంది. ఈ నేపథ్యంలో ఆర్చరీపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ శుభవార్త అందించింది. మహబూబాబాద్ జిల్లాలోని బాల, బాలికలకు ఉచిత ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు సారంగపాణి, పుట్ట శంకరయ్య ప్రకటించారు. జనవరి 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ శిక్షణ శిబిరం జరగనుంది. 18 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనేందుకు అర్హులని నిర్వాహకులు తెలిపారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు శిక్షణ అందిస్తామని చెప్పారు. అనుభవజ్ఞులైన శిక్షకుల పర్యవేక్షణలో ప్రాథమిక నైపుణ్యాల నుంచి ఆర్చరీ యొక్క మౌలిక సూత్రాల వరకు శిక్షణ అందించనున్నారు. ఈ క్రీడ ద్వారా పిల్లల్లో మానసిక స్థిరత్వం, ఏకాగ్రత, సహనం, శారీరక సమన్వయం పెరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మొబైల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన జీవనశైలికి అలవాటు చేసే ఈ క్రీడ, భవిష్యత్తులో కోటా స్కాలర్షిప్లు, ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా మార్గం వేస్తుందని పేర్కొన్నారు. క్రీడా రంగంలో రాణించే వారికి ఉన్న అవకాశాలు పిల్లల జీవితాన్ని మలుపుతిప్పేలా ఉంటాయని అన్నారు. తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు ఈ అవకాశాన్ని గుర్తించి తమ పిల్లలను శిబిరంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఆసక్తి గల విద్యార్థులు ముందుగా 93946 43139 నెంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. విల్లు బాణంతో లక్ష్యాన్ని మాత్రమే కాదు, భవిష్యత్తును కూడా ఛేదించే అవకాశం ఇది అని వారు పేర్కొన్నారు.

TGTEL/25/A3750
... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# మహిళా అధికారుల బదిలీపై మంత్రి కోమటిరెడ్డి ఏం చెప్పారంటే

**హైదరాబాద్, జనవరి 10:** మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం అవడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అబండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.అప్పుడే సగం చనిపోయా. ఇబ్బంది పెట్టొద్దు.రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు



శిక్షస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు.సినిమా టికెట్ల ధరల పెంపుపై.సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. అవసరమైతే హెలికాప్టర్‌లో తరలిస్తాం. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# భూ భారతి పేరుతో ఏజెంట్ల దందా ఏకంగా

**జనగామ, జనవరి 10:** గతంలో ధరణి.. ప్రస్తుతం భూ భారతి.. పేరు ఏదైతేనేం వారి వసూళ్లకు అంతు ఉండదు. తాము చేసిందే స్లాటు, చెప్పిందే రేటు అన్నట్లుగా వైఖరి ఉంటుంది. డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు, మీ సేవా కేంద్రాలు. చేసే పని ఒకటే అయినా వసూళ్లలో మాత్రం ఎవరి తీరు వారిదే. భూముల క్రయ విక్రయాల్లో వారిదే కీలకం. అధికారులకు, క్రయవిక్రయదారులకు వారధిగా ఉంటూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూ భారతి పోర్టల్ ద్వారా ఆక్రమాలకు పాల్పడ్డ వైనం జిల్లాలో వెలుగుచూడగా స్లాట్ బుకింగ్ కేంద్రాలు, మీసేవా కేంద్రాల్లో వసూళ్లు, వాటి పని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.అమాయకులే లక్ష్యంగా..భూముల క్రయ విక్రయాలకు వచ్చే అమాయకులు, అవసరార్థులే లక్ష్యంగా కొందరు డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు అక్రమ దందాకు తెరలేపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూముల క్రయవిక్రయాలు జరగాలంటే మొదటగా తమకు అనుకూలమైన తేదీలో స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ స్లాట్‌లను సొంతంగానూ చేసుకునే అవకాశం ఉంటుంది. కానీ, చాలా మందికి అవగాహన లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లను, మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. వీరు స్లాట్ బుక్ చేసి డాక్యుమెంట్ ఫైల్ తయారు చేసి తహసీల్దార్ వద్దకు పంపిస్తారు. తహసీల్దార్ దీనిని పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి



చేస్తారు. కాగా, ఈ పనికి మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రూ.200 చొప్పున తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని చోట్ల మీసేవా కేంద్రాల్లో జీఎస్టీ, ఇతర ట్యాక్స్‌ల పేరుతో రూ.300 వరకు తీసుకుంటుండగా ప్రైవేటుగా పెట్టుకున్న స్లాట్ బుకింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రం రూ.1000 నుంచి రూ. 1500 పైనే తీసుకుంటున్నా రన్న ప్రచారం ఉంది.జిల్లాలో కొన్ని చోట్ల స్లాట్ బుకింగ్ ఏజెంటు చలాన్ రశీదులను ఎడిట్ చేసి ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నా రన్న ప్రచారం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీకి సంబంధించిన ప్రింట్ అవుట్ తీసిన తర్వాత ఉదాహర ణకు దానిపై రూ.10వేలు ఉంటే దానిని స్కాన్ చేసి రూ.20 వేలుగా మార్చి తిరిగి ప్రింట్ తీసి ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీల ఛార్జీలపై పూర్తిగా అవగాహన లేని వారి విషయంలో ఈ విధంగా వ్యవహరి స్తున్నారని తెలుస్తోంది. దీనితో పాటు ఆధార్ కార్డులో తప్పిదా లున్నాయని, వాటిని సరిచేయాలంటే ఎక్కువ డబ్బులు కావాల ంటూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమ ంలో కొన్ని చోట్ల తహసీల్దార్ల పేర్లు చెప్పి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి స్లాట్ బుక్ అయితే ఆ రోజుకు రిజిస్ట్రేషన్ జరగాల్సిందే. లేనిపక్షంలో స్లాట్ రద్దవుతుంది. స్లాట్ రద్దు అయి ంతే ఒకసారి చెల్లించిన రిజిస్ట్రేషన్ చార్జీలు తిరిగి రావు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు క్రయ విక్రయదారులను భయపెట్టి మరీ అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ ఆగుతుందన్న భయంతో అడిగినంత ఇస్తున్నారన్న ప్రచారం ఉంది. ఒక్కో డాక్యుమెంట్ బయటకు రావాలంటే కొందరు ఏకంగా రూ.3000 వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# టార్గెట్ మున్సిపోల్స్ బీఆర్ఎస్ ప్రత్యేక కార్యాచరణ

**హైదరాబాద్, జనవరి10:** తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాల వారీగా వరుస సమీక్షలతో కేడర్‌లో జోష్ నింపుతున్నారు. ఈ క్రమంలోనే పట్టణ ప్రాంతాల్లో తన పట్టును నిరూపించుకోవడానికి బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. కేటీఆర్ పర్యటనలతో గులాబీ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.టార్గెట్ మున్సిపోల్స్. .మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోంది. కేటీఆర్ వరుస సమీక్ష సమావేశాలు మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పట్టు సాధించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా కేటీఆర్ నేరుగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయి నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.సన్నాహక సమావేశాలు. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక సమస్యలు, పార్టీ బలాబలాలపై కేటీఆర్




చర్చిస్తున్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఇప్పటికే కీలక నేతలు, మాజీ ఎమ్మెల్యేలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలను ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో (శనివారం) సమావేశం కానున్నారు. కీలక నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలిపై కీలక సూచనలు ఇవ్వనున్నారు.కాంగ్రెస్ పాలనపై అస్త్రాలు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించుకుంది. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులకు ఖర్చు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకో వాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ భగీరథ, పలు పథకాల నిర్వహ ణను కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శిస్తున్నా రు.పంచాయతీ ఎన్నికల స్ఫూర్తితో.. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుదా రులు మంచి ఫలితాలు సాధించారని, అదే ఊపును మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ఓటర్లు ఎప్పుడూ అభివృద్ధిని కోరుకుంటారని తమవైపే ఉంటారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భావిస్తున్నారు.

# డ్రగ్ కంట్రోల్ హెచ్చరిక పిల్లలకు ఈ సిరప్ వాడకండి

**హైదరాబాద్:** తెలంగాణలో పిల్లల ఆరోగ్యం విషయంలో ఆందోళన కలిగించే పరిణామం వెలుగులోకి వచ్చింది. చిన్నారుల్లో అలర్జీ, దురద, జలుబు చికిత్స కోసం విస్తృతంగా వాడుతున్న ాల్రీఎశీత్-ఖఱఅ సిరప్ వాడకాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సూచించింది. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రసాయన పరీక్షల్లో ఈ మందులో ప్రమాదకరమైన ఎథిలీన్ గ్లైకాల్ పదార్థం అధికంగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.ఈ మందు ప్రత్యేకంగా ాూా-24002 అనే బ్యాచ్‌లో సమస్య ఉన్నట్లు గుర్తించారు. బీహార్‌లోని హజీపూర్‌లో ఉన్నఈ సిరప్‌ను తయారు చేసింది. ల్యాబ్ టెస్టుల్లో ప్రమాదకర రసాయనం మమేరులో ఉన్నట్లు గుర్తించడంతో కు జణూజూ అత్యవసర నోటీసు పంపింది.దీనితో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు రాష్ట్రంలోని అన్ని ఫార్మసీలు, మెడికల్ స్టోర్లు, ఆసుపత్రులకు స్టాప్ యూజ్ నోటీస్ జారీ చేశారు. ఈ బ్యాచ్ సిరప్‌ను వెంటనే విక్రయం నిలిపివేయాలని, ఉన్న స్టాక్‌ను




సంస్థకు తిరిగి తీసుకునే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూటర్లు, హోల్‌సేలర్లు స్టాక్‌ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.సాధారణంగా పిల్లలలో మంట, దురద, అలర్జీ వల్ల వచ్చే జలుబు వంటి సమస్యలకు ఈ సిరప్ ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. కానీ ఇందులోని ఎథిలీన్ గ్లైకాల్ అనే రసాయనం శరీరంలో చేరితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంది. చిన్నారులకు ఇది మరింత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అధికారులు ప్రజలకు సైతం సూచనలు జారీ చేశారు. ఇళ్లలో సిరప్ ఉంటే వెంటనే వాడకం నిలిపివేయాలని, షాప్‌లు లేదా ఆసుపత్రుల్లో కనిపిస్తే సంబంధిత ఫార్మసిస్ట్‌లకు లేదా డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు అవసరమైతే వైద్యుల సలహా తీసుకుని పిల్లలకు ప్రత్యామ్నాయ మందులను మాత్రమే వాడాలని సూచించారు.

# దగ్గుబాటి కుటుంబంపై తప్పుడు వార్తలు రాస్తే చర్యలు తప్పవు

**హైదరాబాద్,** దగ్గుబాటి కుటుంబంపై వచ్చిన తప్పుడు వార్తలను ప్రముఖ నిర్మాత డి.సురేశ్ బాబు ఖండించారు(. ఈ నెల 2న న్యాయ స్థానంలో హాజరు కావాలన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాలను వక్రీకరించి ఇలాంటి కథనాలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. తాను వ్యక్తిగతంగా హాజరు కానవసరం లేదని కోర్టు ఇప్పటికే వెల్లడించిందని పేర్కొన్నారు. నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీకి ఎలాంటి కారణాలూ లేవని న్యాయస్థానం తెలిపిందని చెప్పారు సురేశ్ బాబు.ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురితం కావడంపై సురేశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. 'సంచలనాత్మక కథనాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం ఆవేదన కలిగిస్తోంది. ఇలాంటి తప్పుడు ప్రచురణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని ఆయన హెచ్చరించారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకముందని స్పష్టం చేశారు. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,



అధికారిక రికార్డులు పరిశీలించాలని ఈ సందర్భంగా నిర్మాత విజ్ఞప్తి చేశారు. ఎక్కడా తమకు నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేస్తామని చెప్పలేదని చెప్పుకొచ్చారు. గతంలోనూ.2017లో టాలీవుడ్ డ్రగ్స్ కేసు సమయంలోనూ.. తన కొడుకులు రానా, అభిరామ్‌లకు డ్రగ్స్ కేసులో ప్రమేయం ఉన్నట్టు పుకార్లు రాగా.. నాడు వాటిని కొట్టిపారేశారు సురేశ్ బాబు. అలాగే భూ వివాదాలపైనా కొన్ని వార్తలు రాగా.. అవి తమ వ్యక్తిగత సమస్యలనీ.. వాటిని బహిరంగంగా చర్చించకుండా వ్యక్తిగతంగా పరిష్కరించుకుంటామని, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారాయన. మొత్తంగా.. దగ్గుబాటి కుటుంబంపై వచ్చే ఊహాగానాలు, తప్పుడు వార్తలను సురేశ్ బాబు ఎప్పటికప్పుడు ఖండిస్తూ, నిజానిజాలను వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇది ప్రజా పాలన కాదు పనికిమాలిన పాలన రేవంత్ పాలనపై నిరుద్యోగుల ఆగ్రహం

**హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు పాలనపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డిది ప్రజాపాలన కాదని, పనికిమాలిన పాలన అని మండిపడుతున్నారు. ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కారు నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ.. ఇవాళ నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు. చిక్కడపల్లి నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు ర్యాలీ నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ నుంచి నిరుద్యోగులు బయలుదేరకముందే పోలీసులు వారిని గేటులోపలికి పంపి తాళం వేశారు. దాంతో నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ఆ పార్టీ హైకమాండ్‌పైన మండిపడ్డారు. మమ్మల్ని నమ్మించి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ ఒక 420, ఆయనొక చెల్లని పైసా అని, తమను దగా చేశాడని విమర్శలు గుప్పించారు.కోదండరామ్ కూడా మంచోడు అనుకున్నామని, వాళ్ళు తమను వాడుకుని పదవులు పొందారని ఆరోపించారు. బల్మూరి వెంకట్ పెద్ద దొంగ అని, 'పుస్తకాలు పక్కన పెట్టి మాకు సపోర్ట్ చేయండి.. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం' అని చెప్పి మోసం చేశాడని విమర్శించారు.



# రాజేంద్రనగర్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు

**హైదరాబాద్:** శివారు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను విభజించి తీసుకొస్తున్న కార్పొరేషన్లను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాటేదాన్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్‌లో డివిజన్లు, జోన్లు, హైదరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు మజ్లిస్ పార్టీకి అనుకూలంగా ఉండేలా చేస్తోందన్నారు. ఈ విధానాన్ని బీజేపీ తీవ్రంగ వ్యతిరేకిస్తోందన్నారు. మైలార్‌దేవుపల్లి డివిజన్‌ను రెండుగా చీల్చి మజ్లిస్‌కు అనుకూలంగా మార్చారన్నారు. నాలుగు డివిజన్లు కావాల్సిన శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లు మాత్ర మే చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రాంతాలను కలిపి రాజేంద్రనగర్ జోన్‌గా చేసి, సైబరాబాద్‌లో కలపాల్సింది పోయి హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడానికి కుట్ర చేస్తున్నారన్నారు. అది మజ్లిస్ పార్టీకి అనుకూలం కోసమే చేస్తున్న కుట్ర అని గుర్తు చేశారు.300 డివిజన్లను ఒకే కార్పొరేషన్‌గా ఉంచాలని, లేని పక్షంలో 100 డివిజన్‌ల చొప్పున మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మజ్లిస్ పైన అంత ప్రేమ ఉంటే 100 డివిజన్లతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారికి అప్పజెప్పాలన్నారు. అలా కాకుండా రాజేంద్రనగర్ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్లు హైదరాబాద్‌లో కలుపుతున్నా, పోలీస్ డివిజన్లను హైదరాబాద్‌లో కలిపినా నోరు మెదపని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మనకు అవసరమాని ప్రజలను ప్రశ్నించారు.




# చేనేత కార్మికుల సంక్షమాన్ని విస్మరించిన ప్రభుత్వం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షమాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో చేనేత రుణమాఫీ, చేనేత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి చేనేత సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరాయి. దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్ష శిబిరాన్ని బూర నఅబశ్రీశ్రీర్సఅబశ్రీశ్రీయ్య గౌడ్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి చేనేత కార్మికులు పెద్ద స్ఫూర్తినిచ్చారన్నారు. చేనేత కార్మికుల సంక్షమం కోసం అంకితభావంతో కృషి చేసిన వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, మంత్రి పదవిని, ఆస్తిని, సొంత ఇంటిని త్యాగం చేశారని గుర్తు చేశారు. చేనేత కళాకారులు పారిశ్రా మికవేత్తలుగా ఎదగాలని, కులవృత్తులు కుటీర పరిశ్రమలుగా కావాలన్నారు. కార్మికుల హక్కులు, సంక్షమ పథకాలు, సంక్షమం కోసం యాచించడం కాదు శాసించడం కావాలన్నారు.చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.33 కోట్లు ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. చేనేత రుణమాఫీ, చేనేత భరోసా, త్రిఫ్ట్ స్కీం పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని, 12 సంవత్సరాలు గడిచినా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, బలోపేతం చేయాలని ఆయఅబశ్రీశ్రీన డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయకపోతే హైదఅబశ్రీశ్రీరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. చేనేత వర్గాలకు భరోసాని ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఎన్నికల్లో ప్రభుత్వం మెడలు వంచేలా తగిన బుద్ధి చెప్పాలని ఆయఅబశ్రీశ్రీన పిలుపునిచ్చారు.



# సంక్రాంతి జోష్ నగరంలో ట్రాఫిక్ రష్

**హైదరాబాద్, జనవరి 10:** సంక్రాంతి పండుగ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో భాగ్యనగర పరిసర రహదారులన్నీ ట్రాఫిక్ జామ్‌తో కిటకిటలాడుతున్నాయి. నేడు రెండో శనివారం, రేపు ఆదివారం కావడంతో.. పండుగకు ముందే ప్రయాణికులు ఊర్లకు వెళ్తుండటమే ఈ రద్దీకి ప్రధాన కారణం. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై(చీఎ-65) వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. మరీ ముఖ్యంగా ఓవైపు ఔటర్ రింగ్ రోడ్(ూ==) వద్ద వాహనాలు బారులు తీరగా.. మరోవైపు పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఉదయం నుంచీ వెహికిల్స్ క్యూ కట్టాయి. పెద్ద కాపర్తి నుంచి వెలిమినేడు వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.సాధారణంగా.. పంతంగి టోల్‌ప్లాజా మీదుగా రోజుకు సుమారు 35వేల నుంచి 40వేల వరకూ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే.. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే సుమారు 65 వేల వెహికిల్స్ ఆ మార్గంలో పరుగులు పెట్టాయి. ఇక.. నేడు ఈ రద్దీ మరింత పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో వాహనాల రద్దీని నియంత్రించేందుకు టోల్‌ప్లాజా సిబ్బంది సహా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇంత పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అవ్వడానికి ప్రధాన కారణాలు రోడ్డు ఇరుకుగా ఉండటం, సంక్రాంతి సందర్భంగా వాహనాల రద్దీ భారీగా పెరగడం. అదనంగా.. పెద్ద కాపర్తి దగ్గర జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులూ ట్రాఫిక్‌ను మరింత తీవ్రతరం చేశాయి. అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి రోడ్లు విస్తరించినప్పటికీ, పండుగ సీజన్ రద్దీ ముందు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.మరోవైపు.. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లోనూ వాహనాల రద్దీ పెరిగింది. హైవే సర్వీస్ రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులు నెమ్మదిగా రాకపోకలు సాగిస్తున్నారు. అటు.. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాలతో కీసర టోల్‌ప్లాజా కిటకిటలాడుతోంది.



TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ విలవిల అందుకే హడావిడి రాజ్యాంగ సవరణలు

**పాకిస్థాన్:** ఇటీవల హడావుడిగా చేపట్టిన రాజ్యాంగ సవరణలు చేపట్టడంపై భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ () జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'ను అడ్డుకోలేక ఆ దేశం ఎదుర్కొన్న వైఫల్యాలకు ఇది నిదర్శనమని ఎద్దేవా చేశారు. పొరుగు దేశానికి పరిస్థితులు అనుకూలించలేదని చెప్పడానికి ఈ పరిణామాలే నిరూపణ అని ఆయన అన్నారు. శుక్రవారం పుణెలో జరిగిన 'పబ్లిక్ పాలసీ ఫెస్టివల్'లో జనరల్ చౌహాన్ ప్రసంగిస్తూ, భారత్‌లో ప్రతిపాదిత 'జాయింట్ థియేటర్ కమాండ్ల' పురోగతిని వివరించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2026 మే 30 వరకు గడువు ఇచ్చిందని అన్నారు. అయితే గడువు కంటే ముందే ఈ వ్యవస్థను అమల్లోకి తీసుకురావడానికి సాయుధ దళాలు కృషి చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ బాధ్యత తమ ప్రాధాన్యతలలో ఒకటిగా పేర్కొన్న ఆయన, ప్రస్తుతం ఇది తుది దశలో ఉందని చెప్పారు.పాకిస్థాన్ రక్షణ వ్యవస్థలో కీలక మార్పులు!ఆపరేషన్ సింధూర్ ప్రస్తుతం తాత్కాలికంగా ఆగిందని అభివర్ణించిన సీడీఎస్, పాకిస్తాన్ సైనిక నిర్మాణంలో వచ్చిన మార్పులపై కీలక విశ్లేషణ చేశారు. "పాకిస్థాన్?లో హడావుడిగా చేసిన రాజ్యాంగ సవరణలు కొన్ని వాస్తవాలను తెలియజేస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాక్?కు ఏమీ



అనుకూలించలేదు. తమ వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయని వారు గుర్తించారు" అని జనరల్ చౌహాన్ అన్నారు.పాకిస్థాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243కు చేసిన సవరణల వల్ల ఆ దేశ రక్షణ సంస్థలో వచ్చిన ప్రధాన మార్పులను ఆయన ఎత్తి చూపారు. పాక్?లోని మూడు దళాల మధ్య సమన్వయం కోసం గతంలో ఉన్న 'ఛైర్మన్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ' పదవిని రద్దు చేసి, దాని స్థానంలో 'చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్' (సీడీఎఫ్) పదవిని సృష్టించారు. అయితే, ఈ పదవిని కేవలం ఆర్మీ చీఫ్ మాత్రమే సృష్టించగలరని పేర్కొనడం ద్వారా సంయుక్త సైనిక తత్వం అనే ప్రాథమిక సూత్రానికే పాక్ తూట్లు పొడిచిందని ఆయన విమర్శించారు. నేషనల్ స్ట్రాటజీ కమాండ్, ఆర్మీ రాకెట్ ఫోర్సెస్ కమాండ్ ఏర్పాటు ద్వారా పాకిస్థాన్ తన సాయుధ బలగాలను కేంద్రీకరిస్తోంది. దీనివల్ల ఆర్మీ, నౌకాదళం, వాయుసేనలతో కూడిన ఉమ్మడి కార్యకలాపాలు, అణ్వాయుధ వ్యవహారాలన్నీ ఆర్మీ చీఫ్ నియంత్రణలోకి వెళ్తాయి. ఇది పాక్? 'ల్యాండ్-సెంట్రిక్ట' ఆలోచనా విధానాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన విశ్లేషించారు. సర్వసన్నద్ధంగా భారత్‌గతంలో జరిగిన ఉరి సర్జికల్ స్ట్రైక్స్, డోక్లామ్, గల్వాన్ ఘర్షణలు, బాలకోట్ ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్?ల నుంచి భారత సైన్యం అనేక పాఠాలు నేర్చుకుందని జనరల్ చౌహాన్ తెలిపారు. ఇప్పటివరకు ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కమాండ్ ఏర్పాట్లు చేస్తూ వచ్చిన భారత సాయుధ దళాలు, ఇకపై ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి వీలుగా ఒక 'వ్యవస్థ'ను రూపొందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# కరూర్ ఘటనపై దర్యాప్తులో మరో కీలక పరిణామం

**కరూర్ :** కరూర్ తొక్కిసలాట కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్‌కి సీబీఐ మూడు రోజుల క్రితం సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు సీజ్ చేశారు. కరూర్ సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు వాహనాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ పట్టణంలో విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 110 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక మూడు రోజుల క్రితం విజయ్‌కి సీబీఐ నోటీసులు పంపింది. ఈ నెల 12న తమ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసులలో ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలోని సీబీఐ హెడ్ క్వార్టర్స్‌లో విజయ్‌ని విచారించనున్నట్లు తెలిపింది.అదేవిధంగా సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలో ఈ కమిటీని వేసింది. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా చూడాలని టీవీకే పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సుప్రీంకోర్టు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడంతోపాటు, ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది.



# ఈడీ మమత- సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసిన టీఎంసీ సర్కార్

**పశ్చిమ బంగాల్:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), టీఎంసీ ప్రభుత్వం మధ్య వివాదం శనివారం సుప్రీంకోర్టుకు చేరింది. ఐప్యాక్ కార్యాలయాలు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసాలపై ఈడీ దాడుల వ్యవహారం ఇప్పుడు న్యాయపోరాటానికి దారితీసింది. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కావియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చుననే ఊహాగానాల మధ్య మమతా సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా గురువారం కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయం, ప్రతీక్ జైన్ ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల సమయంలో బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా అక్కడికి చేరుకోవడం



తీవ్ర కలకలం రేపింది. సీఎం మమతా బెనర్జీ దాడులు జరుగుతున్న చోటుకు చేరుకుని, తమ ఆధీనంలో ఉన్న కీలకమైన భౌతిక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను బలవంతంగా తీసుకెళ్లారని ఈడీ ఆరోపించింది. పోలీసుల సాయంతో ఆమె దర్యాప్తు కు ఆటంకం కలిగించారని, సాక్ష్యలను మాయం చేశారని పేర్కొంటూ ఈడీ శుక్రవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఈ ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని కోరింది. ఈ ఆరోప ణలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించారు. తాను అక్కడికి వెళ్లడాన్ని ఆమె సమర్థించుకున్నారు. ఈడీ అధికారులు దర్యాప్తు పేరుతో ఓటర్ల రహస్య సమాచారాన్ని, బూత్ లెవల్ ఏజెంట్ల వివరాలు, సామాన్య ప్రజల విన్నపాలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఉదయం 6 గంటలకే అధికారులు కార్యాలయంలోకి ప్రవేశించారని, తాను కొన్ని గంటల తర్వాత అక్కడికి వెళ్లానని చెప్పారు.

# ఇరాన్‌లో ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్లు కట్ 200 మందికి పైగా మృతి

**ఇరాన్ :** ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్నాయి. అవినీతి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో ఇరాన్ ప్రభుత్వంపై ప్రజలు ప్రారంభించిన శాంతియుత నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 200 మందికి పైగా మృతి చెందినట్టు ఇరాన్‌కు చెందిన ఓ డాక్టర్.. టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు (×ఖీుఅ జూతీశీవర్ం 2026).ఒక్క టెహ్రాన్ నగరంలోనే 200 మంది చనిపోయారని, దేశ వ్యాప్తంగా సంభవించిన మరణాలు చాలా ఎక్కువగా ఉండొచ్చని ఆ డాక్టర్ పేర్కొన్నారు. ఉత్తర టెహ్రాన్‌లోని ఓ పోలీస్ స్టేషన్ వెలుపల నిరసనకారులపై భద్రతా దళాలు మెషిన్‌గన్‌లతో కాల్పులు జరిపాయని, ఆ కాల్పుల్లో 38 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇరాన్ వ్యాప్తంగా ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్లను పూర్తిగా నిలిపేశారని, అందువల్ల పూర్తి సమాచారం బయటకు రావడం లేదని ఆ డాక్టర్ అభిప్రాయపడ్డారు .కాగా, ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణమంటూ ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు (×ఖీుఅ అత్‌వతీఅవ్ ఎశ్రీఖుఎనిశీబ్). అమెరికా అధ్యక్షుడిని సంతోషపరచడానికి ఇరాన్ ప్రజలు సొంత దేశాన్ని నాశనం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేతులు ఇరాన్ రక్తంతో తడిచాయని విమర్శించారు. కాగా, ప్రవాసంలో తలదాచుకుంటున్న ఇరాన్ యువరాజు రెజా పహ్లావి డొనాల్డ్ ట్రంప్‌నకు ఓ విజ్ఞప్తి చేశారు. ఇరాన్ ఆందోళనల విషయంలో అమెరికా జోక్యం చేసుకుని ప్రభుత్వం చేస్తున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.



# చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి అజిత్ డోభాల్ కీలక వ్యాఖ్యలు


**న్యూఢిల్లీ:** దేశ చరిత్రలో గతంలో ఎన్నో దాడులు, అణిచివేతలు జరిగాయని, వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ (ూాయిత్ ఐశీఝుశ్రీ) అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రతీకారం మంచిదే అయినా దానిని ప్రేరణ శక్తిగా మలుచుకోవాలని సూచించారు. ఇందు కోసం దేశ సైనిక, ఆర్థిక పాటవం, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాలని అన్నారు. మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, ధీరత్వం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు.'మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని



దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథ. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యా యని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోం దన్నారు. అయితే ఇందుకు తగిన ఫైర్ ఇవాల్ట్ యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు

# చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకుని శక్తిమంతమైన భారత్‌ను నిర్మించాలి

**ఢిల్లీ :** భారతదేశ స్వాతంత్ర్యం ఎన్నో త్యాగాల ఫలితమని, వాటి వెనుక ఉన్న బాధ, అవమానం, జరిగిన నష్టాలను యువత ఎప్పటికీ మరిచిపోవద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ సూచించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భారత స్వాతంత్ర్యం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకొని శక్తిమంతమైన భారత్‌ను నిర్మించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.తీవ్రమైన అవమానాలను ఎదుర్కొన్న తర్వాతనే!భారత స్వాతంత్ర్యం ఒక్కరోజులో సాధించిన విజయం కాదని అజిత్ డోభాల్ స్పష్టం చేశారు. తరతరాల భారతీయులు అపారమైన కష్టాలు అనుభవించారని, అవమానాలు భరించారని చెప్పారు. "ఈరోజు మనం చూస్తున్న స్వతంత్ర భారతదేశం ఎప్పుడూ ఇలాగే లేదు. మన ముందు తరాలు దీనికోసం గొప్ప త్యాగాలు చేశారు. వారు తీవ్రమైన అవమానాలను ఎదుర్కొన్నారు" అని అజిత్ డోభాల్ చెప్పారు."ఎన్నో సందర్భాల్లో అశక్తతతో చూస్తూ ఉండిపోయారు. ఎంతోమంది ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. మన గ్రామాలు కాలిపోయాయి. మన నాగరికత నాశనం అయింది. మన ఆలయాలు దోచుకున్నారు. అయినా మనం మౌనంగా నిలబడ్డాం" అని వ్యాఖ్యానించారు. ఈ చరిత్రే నేటి యువత ముందున్న అసలైన సవాల్ అని ఆయన అన్నారు. ప్రతి యువకుడి మనసులో ఆవేశం, తపన ఉండాలని చెప్పారు.ప్రతీకారం అనే పదం సరైనది కాకపోవచ్చని అంగీకరిస్తూనే, చరిత్ర నుంచి వచ్చే ప్రతీకార భావన ఒక శక్తివంతమైన ప్రేరణగా మారాలని ఆయన పేర్కొన్నారు. "మన చరిత్రకు ప్రతీకారం తీర్చుకోవాలి. అది హింస ద్వారా కాదు. మన దేశాన్ని తిరిగి నిలబెట్టడం ద్వారా. మన హక్కులు, మన ఆలోచనలు, మన నమ్మకాలు ఆధారంగా ఒక గొప్ప భారతదేశాన్ని నిర్మించడం ద్వారా ఆ ప్రతీకారం సాధించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.



# పుతిన్‌ను కూడా అమెరికా అరెస్ట్ చేస్తుందా

**అమెరికా:** వెనెజువెలా దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం ఆకస్మికంగా బంధించిన ఘటన అంతర్జాతీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. ఆ పరిణామం తర్వాత, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై కూడా అమెరికా ఇలాంటి సైనిక చర్య చేపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించు కున్నాయి.ఎన్నో ఏళ్లుగా పుతిన్‌తో మంచి పరిచయం!ఇటీవల డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన మీడియా సమావేశంలో యూఎస్ మీడియా ప్రతినిధులు కీలక ప్రశ్నలు సంధించారు. మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ, ఎన్నో ఏళ్లుగా తనకు పుతిన్‌తో మంచి పరిచయం, స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు.ఎనిమిది యుద్ధాలను ఆపేశా అయితే ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధం విషయంలో పుతిన్ వైఖరిపై ట్రంప్? తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ యుద్ధం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా సైనికులు పెద్ద సంఖ్యలో మరణిస్తున్నారు. ఈ పరిస్థితి నన్ను తీవ్రంగా కలిచివేస్తోంది" అని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది యుద్ధాలను ఆపినట్లు ట్రంప్ మరోసారి గుర్తు చేశారు.ఆ




ప్రయత్నాలు కొనసాగిస్తూనే!అయితే రష్యా ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మాత్రం ఇప్పటివరకు విజయం సాధించలేకపోతున్నానని చెప్పారు. "ఈ యుద్ధాన్ని ఆపడం చాలా క్లిష్టంగా మారింది. అయినప్పటికీ దీన్ని ముగించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుతిన్‌పై సైనిక చర్యలు చేపడతారా అనే ప్రశ్నకు ట్రంప్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు.పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమర్థించిన విషయం తెలిసిందే.పుతిన్?ను ఉద్దేశించి జెలెన్‌స్కీ ఇలా!ఈ ఘటనపై స్పందించిన జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ అరెస్టు అంశాన్ని ప్రస్తావించారు. "నియంతలను ఇలాగే ఎదుర్కోవడం సాధ్యమైతే, అలాంటి వారి విషయంలో ఏం చేయాలో అమెరికాకు బ వ్యాఖ్యానిం చారు. జెలెన్‌స్కీ వ్యాఖ్యలు పుతిన్‌ను ఉద్దేశించి చేసినవేనని అంతర్జాతీయ రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై దాడుల పరంపరను కొనసాగిస్తున్న పుతిన్‌ను కూడా ట్రంప్ ఇదే తరహాలో హ్యాండిల్ చేయాలని ఆయన సూచించినట్లుగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఉక్రెయిన్ యుద్ధంపై తీవ్ర అసంతృప్తిఒకవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో స్నేహం ఉందని చెబుతూనే, మరోవైపు ఉక్రెయిన్ యుద్ధంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హం. అలాగే సైనిక తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. వెనెజువెలా అధ్యక్షుడు మదురో అరెస్టు ప్రపంచ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరలేపగా, పుతిన్‌పై కూడా ఇలాంటి చర్యలు ఉంటాయా అనే ప్రశ్నలకు ట్రంప్ ఇప్పుడు ఇచ్చిన సమాధానం స్పష్టతనిచ్చినట్లైంది. ఉక్రెయిన్‌త- రష్యా యుద్ధం ముగింపే తన లక్ష్యమని, అయితే దానికోసం సైనిక మార్గాన్ని ఎంచుకోనని ట్రంప్ మరోసారి క్లారిటీ ఇచ్చారు.

# జారండ్ కార్మికులు నైజర్‌లో కిడ్నాప్

**రాంచీ:** జారండ్‌కు చెందిన ఐదుగురు కార్మికులు పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజర్‌లోని ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు. ఆ దేశంలో వారు కిడ్నాప్ అయ్యారు. అయితే 8 నెలల తర్వాత సురక్ష తంగా భారత్‌కు చేరుకున్నారు. జారండ్‌లోని గిరిదిహ్ జిల్లాలోని బాగోదర్‌కు చెందిన ఫల్జిత్ మహతో, రాజు కుమార్, చంద్రిక మహతో, సంజయ్ మహతో, ఉత్తమ్ మహతో గత ఏడాది ఆఫ్రికా దేశమైన నైజర్ వెళ్లారు. ట్రాన్స్‌మిషన్ లైన్లు వేసే ఒక ప్రైవేట్ కంపెనీలో వారు పని చేస్తున్నారు.కాగా, 2025 ఏప్రిల్ 27న జార?ండ్‌కు చెందిన ఈ ఐదుగురు కార్మికులు నైజర్‌లో కిడ్నాప్ అయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న వారి కుటుంబాలు ప్రభుత్వ సహాయాన్ని కోరాయి. సీఎం హేమంత్ సోరెన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వలస కార్మికుల నియంత్రణ అధికారులు నైజర్‌లోని ప్రైవేట్ కంపెనీని సంప్రదించారు. నైజర్‌లోని భారత రాయబార కార్యాలయం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయంతో కిడ్నాపర్ల చెర నుంచి వారిని విడిపించారు.మరోవైపు సుమారు 8 నెలల తర్వాత నైజర్‌లో కిడ్నాపైన జారండ్ కార్మికులు జనవరి 9న విమానంలో ముంబై చేరుకున్నారు. ఆరోగ్య పరీక్షలు, అవసరమైన ప్రభుత్వ, చట్టపరమైన లాంఛనాల తర్వాత జనవరి 14న జారండ్‌లోని చేరుకుంటారని ఆ రాష్ట్ర వలస కార్మికుల నియంత్రణ అధికారి తెలిపారు.



# ఐపీఎల్‌తో మీకు పోలికా పీఎస్‌ఎల్‌లో రెండు కొత్త ఫ్రాంచైజీల విలువ రూ. 110 కోట్లు





ఢిల్లీ : నిత్యం బీసీసీఐతో కయ్యాలకు దిగే పాకిస్థాన్ క్రికెట్‌కు తమ స్థాయి ఏంటో మరోసారి తెలిసొచ్చింది. ఐపీఎల్‌కు తామేమీ తీసిపోమన్నట్టుగా వ్యవహరించే ఆ బోర్డు.. తాజాగా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో రెండు కొత్త ఫ్రాంచైజీ (సియాల్‌కోట్, హైదరాబాద్)లను అమ్మగా ఆ రెండింటికీ వచ్చిన బిడ్‌లు 12.75 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 114 కోట్లు) మాత్రమే. సియాల్‌కోట్ ఫ్రాంచైజీని 'ఓజెడ్ డెవలపర్స్' రూ. 58.38 కోట్లకు బిడ్ వేయగా హైదరాబాద్‌ను రూ. 55.57 కోట్లతో అమెరికా కంపెనీ ఎఫ్‌కేఎస్ గ్రూప్ దక్కించుకుంది. బిడ్‌లు ముగిసిన తర్వాత పీఎస్‌ఎల్‌పై ట్రోల్స్ వర్షం మొదలైంది. బీసీసీఐ, ఐపీఎల్‌తో పోల్చుకునే పీసీబీ.. రెండు ఫ్రాంచైజీలకు వచ్చిన మొత్తమెంతో చూసుకుని మాట్లాడాలని నెటిజన్లు హితువు పలికారు .హైదరాబాద్ ఫ్రాంచైజీ విలువ ఐపీఎల్‌లో రిషభ్ పంత్ (రూ. 27 కోట్లు), శ్రేయాస్ అయ్యర్ (రూ. 26.75) సాలరీలకు (ఇద్దరివి కలిపి రూ. 53.75 కోట్లు) దాదాపు సమానంగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో అమ్ముడైన టాప్-9 ప్లేయర్స్‌కు వచ్చినంత మొత్తంతో పాకిస్థాన్ రెండు ఫ్రాంచైజీలకు బిడ్ వేసిందని జోకులు పేల్చుతున్నారు. కాగా 2022లో బీసీసీఐ.. లక్నో, గుజరాత్ ఫ్రాంచైజీలకు బిడ్ వేసినప్పుడు ఆ రెండు రికార్డు ధరకు అమ్ముడయ్యాయి. గుజరాత్ ఫ్రాంచైజీ విలువ రూ. 5,625 కోట్లు కాగా లక్నో జట్టును సంజీవ్ గొయెంకా ఏకంగా రూ. 7,090 కోట్లు పెట్టి సొంతం చేసుకున్నారు.

# బంగ్లాదేశ్‌కు ఐసీసీ షాక్..ఇండియాలో




వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# డీక్లెర్క్ సిక్సర్ల మోత.. ఉత్కంఠ విజయంతో బోణీ కొట్టిన ఆర్సీబీ



డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ ఆరంభ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదిరే విజయం సాధించింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో నడినే డీక్లెర్క్(63 నాటౌట్) సిక్సర్ల మోతతో ముంబై ఇండియన్స్‌కు పరాభవం తప్పలేదు. 65కే సగం వికెట్లు కోల్పోయిన ఆర్సీబీని ఆదుకున్న ఈ సఫారీ చిచ్చరపిడుగు.. ఆఖరి ఓవర్లో 2 సిక్సర్లు, 2 ఫోర్లతో జట్టును ఒంటిచేత్తో గెలిపించింది. దాంతో.. ఓటమి ఖాయమనుకున్న మంధాన సేన అనూహ్యంగా 3 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌లో మాజీ ఛాంపియన్ శుభారంభం చేసింది. ఫినిషర్ నడినే డిక్లెర్క్(63 నాటౌట్) మెరుపులతో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌కు షాకిస్తూ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. భారీ ఛేదనను దూకుడుగా ఆరంభించిన ఆర్సీబీకి షబ్నం ఇస్మాయిల్ షాకిచ్చింది. ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన(18)ను ఔట్ చేసి తొలి వికెట్ అందించింది. కాసేపటికే నాట్ సీవర్ బ్రంట్ ఓవర్లో పెద్ద షాట్ ఆడిన గ్రేస్ హ్యారిస్(25) బౌండరీ లైన్ వద్ద షబ్నం చేతికి చిక్కింది. దాంతో.. 45కే ఓపెనర్లు డగౌట్ చేరారు. ఆ తర్వాత 9 పరుగుల వ్యవధిలోనే ఆర్సీబీ బ్యాటర్లు రీచా ఘోష్(6), దయలాన్ హేమలత(7), రాధా యాదవ్(1) ఔటయ్యారు. కీలక బ్యాటర్లు డగౌట్ చేరడంతో ఒత్తిడిలో కూరుకుపోయిన బెంగళూరును గెలుపు దిశగా నడిపించింది నడినే డీక్లెర్క్(63 నాటౌట్), అరుంధతి రెడ్డి(20 )తో కలిసి ఆరో వికెట్‌కు 50 రన్స్ జోడించింది. దాంతో.. ఆర్సీబీ 16 ఓవర్లకు 117 పరుగులు చేసిందినాట్ సీవర్ బ్రంట్ వేసిన 20వ ఓవర్లో తొలి రెండు బంతులకు ఒక్క రన్ రాలేదు. మూడో బంతిని డీక్లెర్క్ సిక్సర్‌గా మలిచింది, నాలుగో బంతిని ఫైన్ లెగ్‌లో బౌండరీకి పంపింది. ఐదో బంతిని స్టాండ్స్‌లోకి పంపిన ఫినిషర్ మ్యాచ్‌ను ఆర్సీబీ వైపు తిప్పింది. చివరి బంతికి రెండు రన్స్ అవసరం కాగా బౌండరీతో బెంగళూరును 3 వికెట్ల తేడాతో గెలిపించింది.సంజన, క్యారీ దంచేశారుమహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ తొలి మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ భారీ స్కోర్ కొట్టింది. టాపార్డర్ విఫలమైనా మిడిలార్డర్ బ్యాటర్లు సంజీవన సంజన(45) నికోల క్యారీ(40)లు దంచేశారు. వీరిద్దరూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లను ఉతికేస్తూ డెత్ ఓవర్లలో బౌండరీల మోత మోగించారు. దాంతో.. ఒక దశలో 120 దాటడమే గగనం అనుకున్న ముంబై అనూహ్యంగా 154 పరుగులు చేయగలిగింది.

# 2026లో రాగి బంగారం అవుతుంది




రాగి 2025లో పెట్టుబడిదారులకు మంచి లాభాలు అందించింది. గత సంవత్సరం డేటాను పరిశీలిస్తే, రాగి దాదాపు 60 శాతం గణనీయమైన రాబడిని అందించింది. జనవరి 6, 2026న ప్రపంచ మార్కెట్‌లో రాగి ధర పౌండ్‌కు 6.09 డాలర్లకు చేరుకుంది. ఇది ఒక సంవత్సరం క్రితం కేవలం 3.80 డాలర్లుగా ఉంది. అయితే జనవరి 9న అది స్వల్పంగా తగ్గి 5.84 డాలర్లకి చేరుకుంది. అయితే రాగి ర్యాలీ ఇంకా తగ్గలేదని ట్రెండ్ సూచిస్తుంది. మోతీలాల్ ఓస్వాల్ వెల్త్ మేనేజ్‌మెంట్ నుండి వచ్చిన ఇటీవలి నివేదిక ప్రకారం.. 2025 సంవత్సరం మొత్తం రాగికి ఒక వరం లాంటిది. ధరలు టన్నుకు దాదాపు 13,000 డాలర్లకు పెరిగాయి. ఎలక్ట్రిక్ వాహన () తయారీలో, డేటా సెంటర్ల విస్తరణకు రాగి ఎంతో కీలక. విద్యుత్ కేబుల్స్ నుండి ఆధునిక వాహన బ్యాటరీల వరకు దాని వినియోగం విపరీతంగా పెరిగింది. ఇంకా రక్షణ రంగంలో పెరుగుతున్న ఆర్డర్లు డిమాండ్‌ను పెంచాయి. అందుకే డిసెంబర్ 29న భారతదేశ వీజశలో రాగి ధరలు కిలోగ్రాముకు రూ.1,392.95 రికార్డు స్థాయికి చేరుకున్నాయి.ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ఎ మార్కెట్స్‌లో నిపుణుడు రాస్ మాక్స్‌వెల్ ప్రస్తుత పెరుగుదల రాగి లభ్యత తక్కువగా ఉందని స్పష్టంగా సూచిస్తుందని చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ ఇటీవల సుమారు 600,000 టన్నుల రాగిని కొనుగోలు చేసింది, ఇది ప్రపంచ సరఫరా గొలుసుపై ఒత్తిడిని పెంచింది. అంతర్జాతీయ రాగి అధ్యయన బృందం ఉదహరించిన గణాంకాలు దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. 2026 నాటికి ప్రపంచం 150,000 టన్నుల రాగి లోటును ఎదుర్కొంటుందని అంచనా. నిల్వలు తగ్గుతూ ఉంటే స్వల్పకాలంలో ధరలు మరింత పెరుగుతాయి. రాగిలో పెట్టుబడి పెట్టడం అనేది స్టాక్స్ లేదా బంగారం కొనడం అంత సులభం కాదు. భారత దేశంలో ఇంకా రాగి ఈటీఎఫ్‌లు లేదా మ్యూచువల్ ఫండ్లు అందుబాటులో లేవు. ఇంకా బంగారం, వెండిలా కాకుండా మీరు భౌతిక దుకాణం నుండి రాగి నాణేలు లేదా బార్లను కొనుగోలు చేయలేరు. రిటైల్ పెట్టుబడిదారులకు ఏకైక మార్గం కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ), ఇక్కడ ఫ్యూచర్స్ ట్రేడింగ్ జరుగుతుంది. కానీ ఈ మార్గం ప్రమాదాలతో నిండి ఉంది. ఇక్కడ రాగి లాట్ సైజు 2.5 టన్నులు. అంటే ఒక్క ట్రేడ్‌కు కూడా లక్షల రూపాయల మార్జిన్ మనీ అవసరం. ఇది చిన్న పెట్టుబడిదారులకు ఉండదు. రాగిలో దీర్ఘకాలిక సంపాదన అవకాశాలు ఉన్నప్పటికీ 'రిస్క్ మేనేజ్‌మెంట్ల, కమోడిటీ మార్కెట్ సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకున్న వారికి మాత్రమే అని నిపుణులు స్పష్టంగా సలహా ఇస్తున్నారు.

# ఓ మిడిల్ క్లాస్ వ్యక్తి రూ. 10 కోట్లు సంపాదించడం సాధ్యమే అదెలాగో తెలుసా



ప్రతీ మధ్యతరగతి వ్యక్తికి సొంతింటి కల, ఓ బైక్ లేదా కారు.. ఇలాంటి కలలు ఉంటాయి. వాటిని నెరవేర్చుకునేందుకు సరైన ప్రణాళికలతో పొదుపు చేస్తే సరిపోతుందని బిజినెస్ నిపుణులు అంటున్నారు. ధనవంతులు కావాలనే ప్రతి ఒక్కరి కలను నిజం చేసుకోవడానికి, ముఖ్యంగా రిటైర్‌మెంట్ కోసం పది కోట్ల సంపదను సృష్టించుకునేందుకు సరైన పెట్టుబడి వ్యూహాల చాలా ముఖ్యమని అన్నారు. పెట్టుబడులు వీలైనంత త్వరగా ప్రారంభించడం వల్ల దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడిని చూడొచ్చునని చెప్పారు.ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ. 15 వేలు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్)లో 15 శాతం రాబడితో 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే, అతడి పోర్ట్‌ఫోలియో రూ. 1 కోటి అవుతుంది. ఈ పెట్టుబడిని మరో 15 సంవత్సరాలు.. అంటే మొత్తం 30 సంవత్సరాల పాటు కొనసాగిస్తే, పోర్ట్‌ఫోలియో విలువ రూ. 10.5 కోట్లకు చేరుతుందని బిజినెస్ నిపుణులు అంటున్నారు. ఇది వినడానికి అసాధ్యంగా అనిపించినా, ఏ క్యాలిక్యులేటర్‌లోనైనా ఇది స్పష్టంగా ఉంటుందన్నారు.ద్రవ్యోల్బణం అనేది మన నియంత్రణలో ఉండదు. పెట్టుబడి పెట్టడం, ఎంత కాలం పెట్టుబడి పెట్టాలి, ఎప్పుడు ప్రారంభించాలి లాంటివి మన నియంత్రణలో ఉంటాయి. గత 25 ఏళ్లలో భారత సెన్సెక్స్ స్టాక్ మార్కెట్ 16.2 శాతం రాబడిని ఇవ్వగా, మ్యూచువల్ ఫండ్స్ 70 నుంచి 100 రెట్లు పెరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. కనీసం 15-20 సంవత్సరాల పాటు మార్కెట్‌లో ఉంటే 12-15 శాతం రాబడి సాధించడం పెద్ద కష్టమేమీ కాదని చెప్పారు. పెట్టుబడులలో సమయం 'టైమ్ ఈజ్ మనీ' అనే రూల్ కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలి. అది గుర్తుపెట్టుకుంటే భవిష్యత్తులో టెన్షన్ లేని జీవితాన్ని గడపవచ్చు.

# ప్రీ అప్రూవ్డ్ పర్సనల్ లోన్ అంటే ఏంటి వీటిని ఎలా ఇస్తారు





ప్రజలు తమ వ్యక్తిగత అవసరాలను తీర్చుకోవడానికి బ్యాంకుల నుండి వ్యక్తిగత రుణాలు తీసుకుంటారు. వ్యక్తిగత రుణాలు అన్‌సెక్యూర్డ్ రుణాలు. అటువంటి పరిస్థితిలో ఈ రుణాల వడ్డీ రేట్లు ఇతర రుణాల కంటే కూడా ఎక్కువగా ఉంటాయి. అలాగే ఇది అన్‌సెక్యూర్డ్ రుణం. అందుకే బ్యాంకులు కస్టమర్ ఆదాయం, క్రెడిట్ స్కోర్, ఇతర అర్హతలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే రుణాలు ఇస్తాయి. కానీ చాలా బ్యాంకులు కస్టమర్లకు ప్రీ-అప్రూవ్డ్ వ్యక్తిగత రుణాలను ఇస్తాయి. ఇప్పుడు ఇది ప్రీ-అప్రూవ్డ్ వ్యక్తిగత రుణం ఎందుకు? బ్యాంకులు దీన్ని ఎందుకు ఇస్తాయి? పూర్తి వివరాలు తెలుసుకుందాం..ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్ అనేది కస్టమర్ బ్యాంకు నుండి రుణం పొందాల్సిన అవసరం లేని రుణం. ఈ రుణంలో బ్యాంకులు కస్టమర్‌కు రుణాన్ని అందిస్తాయి. ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఎందుకంటే కస్టమర్ రుణం ఆమోదం పొందడానికి కష్టపడాల్సిన అవసరం లేదు. తక్కువ డాక్యుమెంటేషన్, తక్కువ ప్రక్రియతో రుణం అందుబాటులో ఉంటుంది.బ్యాంకులు ముందస్తు అనుమతి పొందిన వ్యక్తిగత రుణాలను ఎందుకు అందిస్తాయి?మంచి క్రెడిట్ స్కోరు, మంచి ఖాతా బ్యాలెన్స్, లావాదేవీ చరిత్ర ఉన్న కస్టమర్లకు బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లను ఇస్తాయి. ఇటువంటి ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లలో కస్టమర్ రుణాన్ని తిరిగి చెల్లిస్తారని బ్యాంకులు నమ్మకంగా ఉంటాయి. ప్రజలకు రుణాలు ఇవ్వడం వల్ల బ్యాంకు వ్యాపారం పెరుగుతుంది. వారు కొత్త కస్టమర్లను కనుగొనవలసిన అవసరం ఉండదు. కానీ ఉన్న కస్టమర్లకు రుణాలు ఇవ్వడం ద్వారా సంపాదించవచ్చు. బ్యాంకులు తమ అర్హత కలిగిన కస్టమర్లకు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లను ఇస్తాయి.వ్యక్తిగత రుణం తీసుకునేటప్పుడు జాగ్రత్త:చాలా సార్లు ఒక కస్టమర్ కు డబ్బు అవసరం అవుతుంది. అలాగే బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్లు అందిస్తున్నప్పుడు, కస్టమర్ ఎటువంటి ఆలోచన లేకుండా రుణం తీసుకుంటారు. కస్టమర్ సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం, రుణం అన్ని నిబంధనలు, వడ్డీ రేట్లను జాగ్రత్తగా అర్థం చేసుకోవడం, చదవడం చాలా ముఖ్యం. ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్ తీసుకోవడానికి ఎప్పుడూ తొందరపడకండి.చాలా సార్లు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్‌లో మంచి ఆఫర్ వస్తే కొంతమంది అవసరం లేకపోయినా రుణం తీసుకొని, ఆ రుణ మొత్తాన్ని ఆహారం, ప్రయాణం, సెలవుల కోసం ఖర్చు చేస్తారు. వ్యక్తిగత రుణాల వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నందున రుణం తీసుకోకండి. మీరు ఈ రుణంపై అధిక వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది.

# మన 'శంకరవరప్రసాద్‌గారు' టికెట్ రేట్లు పెరిగాయ్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'మన శంకరవరప్రసాద్‌గారు'. పక్కా ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో నయనతార కథనాయిక. విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన కంటెంట్ అభిమానులకు తెగ నచ్చేసింది. ట్రైలర్ తో పాటు పాటలు కూడా సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అన్ని హంగులు పూర్తి చేసుకున్న మన శంకరవం ప్రసాద్ గారు సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రిలీజ్ కు ఒక్క రోజు ముందు అంటే జనవరి 11న మెగా మూవీ స్పెషల్ ప్రీమియర్స్ పడనున్నాయి. ఈ షో టికెట్ ధరను రూ.500గా (జీఎస్టీతో కలిపి) నిర్ణయించారు. రాత్రి 8గంటల నుంచి 10 గంటల మధ్య ఈ ప్రీమియర్స్ షో ను ప్రదర్శించాల్సి ఉంటుంది.ఇక జనవరి 12వ తేదీ నుంచి పది రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునేందుకు ఏపీ సర్కార్ అవకాశం కల్పించింది. అలాగే, రోజుకు 5 షోలకు కూడా అనుమతి ఇచ్చింది. అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేథఅబశ్రీశ్రీరిన్ థ్రెసా, అభినవ్ గోమఠం, సచిన్ ఖేడ్కర్, శరత్ సక్సేనా, హర్షవర్ధన్, రఘుబాబు తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. భీమ్స్ స్వరాలు సమకూర్చారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి'లో సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంది






మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథనాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ‌ డైరెక్టర్ కిషోర్ తిరుమల గారితో ముందు ఒక ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన ఇది కుదరలేదు. తర్వాత 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కథ చెప్పారు. కథ విన్నప్పుడే ఇందులో మోడ్రన్ గర్ల్ పాత్ర చేయాలని అనుకున్నాను. ఆయన కూడా అదే పాత్రకి అనుకున్నానని చెప్పారు. నా సామిరంగతో పోల్చుకుంటే ఇది కంప్లీట్ గా డిఫరెంట్ క్యారెక్టర్. ఖచ్చితంగా నా కెరీర్ లో చాలా కొత్తగా వుంటుంది. ఇందులో నా పాత్ర పేరు మానస శెట్టి. ఇప్పుడున్న అమ్మాయిలు రిలేట్ అయ్యే క్యారెక్టర్. రవితేజ గారి ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. అందులోనూ నాకు తెలుగు అంతగా రాదు. అయితే డైరెక్టర్ గారు చాలా సపోర్ట్ చేశారు. ఆయన చాలా సెన్సిబుల్ డైరెక్టర్. మా పాత్రలని చాలా జాగ్రత్తగా డిజైన్ చేశారు. కాస్ట్యూమ్స్ విషయంలో కూడా చాలా కేర్ తీసుకున్నారు. డైరెక్టర్ గారు నా క్యారెక్టర్ చాలా అందంగా చూపించారు. కమర్షియల్ సినిమాల్లో హీరోల పాత్రల్లో ఎలాంటి తప్పులు కనిపించవు. కాకపోతే ఇప్పుడు కథల్లో చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి క్యారెక్టర్ లో ఏదో ఒక తప్పు, లేదా లోపం వుంటుంది. అలాంటి పాత్రలని చూడటానికి ఆడియన్స్ ఆసక్తి చుపిస్తున్నారు. ఇప్పుడున్న రిలేషన్షిప్స్ లో చాలా కాన్ఫ్లిక్ట్స్ వున్నాయి. అలాంటి అంశాలని దర్శకుడు అద్భుతంగా అందరూ రిలేట్ అయ్యేలా హ్యాండిల్ చేశారు. రవితేజ గారు అద్భుతమైన పెర్ఫార్మర్. ఫన్ ఎమోషన్ అద్భుతంగా పండించారు. ఆయనతో కలసి పని చేయడం చాలా అది చాలా మంచి నవ్వులు పంచే క్యారెక్టర్. రవితేజ గారు, సునీల్ గారు, వెన్నెల కిషోర్, సత్య అందరూ కూడా అద్భుతమైన కామెడీ టైమింగ్ వున్న నటులు. వాళ్ళ టైమింగ్ ని మ్యాచ్ చేయడం ఛాలెంజ్ గా అనిపించింది. నా ప్రతి సినిమా డిఫరెంట్ గా వుండాలని అనుకుంటాను, ఈ సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఖచ్చితంగా కొత్తదనం ఫీలౌతారు. సుధాకర్ చెరుకూరి గారు ఈ సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. అన్ని రకాలుగా సపోర్ట్ చేశారు. ఈ సినిమా కోసం స్పెయిన్ లో షూట్ చేశాం. సినిమా విజువల్ గా చాలా రిచ్ గా వుంటుంది. ఇందులో మాస్ సాంగ్ చేసినప్పుడు చిరంజీవి గారు సెట్స్ లోకి రావడం మెమరబుల్ ఎక్స్ పీరియన్స్. ప్రస్తుతం విశ్వంభర, సర్దార్ 2 చిత్రాలు చేస్తున్నాను. అలాగే 'అది నా పిల్లరా' అనే మరో సినిమా చేస్తున్నాను. కెరీర్ బిగినింగ్ లోనే బిగ్ స్టార్స్ తో కలిసి పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అని పేర్కొంది.ఇక మరో హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ' డైరెక్టర్ కిషోర్ తిరుమల గారు ఈ కథ చెప్పాగానే నచ్చింది. ఈ కథ వినగానే ఇందులో వైఫ్ క్యారెక్టర్ బాలామణి పాత్ర చేయాలని అనుకున్నాను. ఎందుకంటే అప్పటికే రవితేజ గారి సినిమాలో ఒక మోడరన్ అమ్మాయి పాత్ర చేశాను. బాలామణి పాత్ర అయితే నాకు కోసమే అనుకోవడం ఆనందంగా అనిపించింది. కథ చెప్పిన తర్వాత ఇందులో హీరో రవితేజ అని చెప్పడం ఇంకా ఆనందాన్ని ఇచ్చింది. రవితేజ గారితో ఇది నా రెండో సినిమా. ఆయన వర్క్ చేయడం ఎప్పుడూ ఆనందంగా వుంటుంది. ఇందులో నాది వెరీ స్ట్రాంగ్ ఇండిపెండెంట్ క్యారెక్టర్. డైరెక్టర్ కిషోర్ క్యారెక్టర్ చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. బాలామణి పాత్రలో కనిపించడం కొత్త ఎక్స్ పీరియన్స్. కాస్ట్యూమ్స్ విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. క్యారెక్టర్ కి తగ్గట్టు కలర్స్ ఎంచుకోవడం జరిగింది. అలాగే పాటల్లో మంచి కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ కనిపిస్తాయి. విజువల్స్ అన్నీ వైబ్రెంట్ గా వుంటాయి. అమ్మాయిలందరూ రిలేట్ అవుతారు. ఈ సినిమాలో ఒక సర్ప్రైజ్ ఎలిమెంట్ వుంది. అది మీరు సినిమాలోనే చూడాలి. డైరెక్టర్ గారు ప్రతిది నటించి చూపిస్తారు. ఆయన డైలాగ్స్ కూడా చాలా యునిక్ గా వుంటాయి. ఈ కథ అందరికీ కనెక్ట్ అవుతుంది. కామెడీ చాలా సెన్సిబుల్ గా వుంటుంది. ఇందులో డ్యాన్స్ నెంబర్స్ కూడా అందరూ మాట్లాడుడుతున్నారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇందులో మా ఇద్దరి పర్ఫార్మెన్స్ ఎనర్జిటిక్ గా వుంటుంది. ఈ మూవీ జర్నీలో నేను ఆషిక చాలా మంచి ఫ్రండ్స్ అయ్యాం. మా మధ్య మంచి బాండింగ్ వుంది. నేను చిన్నప్పటి నుంచి చెన్నై లో గ్రాండ్ పేరెంట్స్ తో కలసి సెలబ్రేట్ చేసుకుంటాను' అని అంది.

# టాక్సిక్ణ టీజర్ వివాదం










రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న భారీ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్ణ టీజర్ విడుదలైనప్పటి నుంచి సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీసింది. యశ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ టీజర్‌లోని ఒక ఇంటిమేట్ సీన్ ఇప్పుడు సినిమాకన్నా పెద్ద వివాదంగా మారింది. యాక్షన్, గ్యాంగ్‌స్టర్ షేడ్స్‌తో రూపొందిన టీజర్‌లో హీరో లుక్ ఆకట్టుకున్నప్పటికీ, ఒక బోల్డ్ విజువల్ మాత్రం నెటిజన్ల దృష్టిని పూర్తిగా ఆకర్షించింది. టీజర్‌లో బయట కాల్పుల శబ్దాలు వినిపిస్తుండగా, కారులో యశ్ పాత్ర ఒక యువతితో సన్నిహితంగా ఉన్నట్లు చూపించిన సన్నివేశం కొందరికి అభ్యంతరకరంగా అనిపించగా, మరికొందరు దాన్ని కథన శైలిలో భాగంగా చూస్తున్నారు.ఈ సీన్‌పై విమర్శలు చెలరేగడంతో దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ చివరకు స్పందించారు. అయితే ఆమె స్పందన సాధారణంగా కాకుండా వ్యంగ్య ధోరణిలో ఉండటం ఆసక్తికరంగా మారింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా ఆమె స్పందిస్తూ, సమాజం ఇప్పటికీ మహిళల ఆనందం, వారి సమ్మతి, స్వేచ్ఛ వంటి అంశాలపై చర్చల దశలోనే ఉందని వ్యాఖ్యానించారు. ఈ చర్చలన్నింటి మధ్య తాను మాత్రం ప్రశాంతంగా ఉన్నానని పేర్కొనడం ద్వారా విమర్శలకు పరోక్షంగా సమాధానం ఇచ్చారు. ఆ సీన్‌ను కేవలం శృంగార దృశ్యంగా కాకుండా, మహిళల అనుభవాలు, వారి ఎంపికలను ప్రతిబింబించే కోణంలో చూడాలని ఆమె సంకేతాలిచ్చినట్టుగా భావిస్తున్నారు.ఈ వ్యాఖ్యలపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ బహిరంగంగా ప్రశంసలు కురిపించగా, సోషల్ మీడియాలో మాత్రం భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నెటిజన్లు గతంలో మహిళల చిత్రణపై గట్టిగా మాట్లాడిన గీతూ ఇప్పుడు తన సినిమాల్లో అదే తరహా సన్నివేశాలను చూపించడం ద్వంద్వ వైఖరిగా అభివర్ణిస్తున్నారు. మరోవైపు, ఇది పెద్దల కోసం రూపొందిస్తున్న సినిమా అని, దర్శకురాలి సృజనాత్మక స్వేచ్ఛను అర్థం చేసుకోవాలని ఆమెకు మద్దతుగా నిలిచేవారూ ఉన్నారు. యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫార్మ్‌లలో కూడా ఈ అంశంపై వేడి వాదనలు సాగుతున్నాయి. ఒక వర్గం మాత్రం ఇలాంటి సన్నివేశాలను వేర్వేరు ఇండస్ట్రీల్లో వేర్వేరు రీతుల్లో చూడటం సరికాదని ప్రశ్నిస్తోంది. సందర్భం, కథనం ఆధారంగా సినిమాను అర్థం చేసుకోవాలని వారు అభిప్రాయపడుతున్నారు. ఇక 'టాక్సిక్ణ సినిమా విషయానికి వస్తే, ఇది ఒక స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోంది. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో యశ్ సరసన నయనతార, హుమా ఖురేషి, కియారా అద్వానీ, తారా సుతారియా వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అందుకే జబర్దస్ వదిలేసా....



జబర్దస్త్ కామెడీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన కమెడియన్స్ లో రచ్చ రవి ఒకరు. ఎన్నో రకాల స్కిట్స్ చేసి నవ్వులు పూయించాడు రవి. జబర్దస్త్ తో పాటు పలు టీవీ షోల్లోనూ కనిపించి మెప్పించాడు. ఇన్నాళ్లు బుల్లితెరపై సందడి చేసిన రచ్చ రవి.. ఇప్పుడు వరుసగా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటున్నాడు. తనదైన కామెడీ, పంచ్ డైలాగ్స్, నటనతో కమెడియన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు రచ్చ రవి. బలగం సినిమాలో ఆగుతావా రెండు నిమిషాలు అంటూ అతను చెప్పిన డైలాగ్ ఎంతగా పాపులర్ అయ్యిందో చెప్పక్కర్లేదు. ప్రస్తుతం తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ అవకాశాలు అందుకుంటూ ఇండస్ట్రీలో బిజీ నటుడిగా మారుతున్నాడు. ఇటీవలే అఖండ 2, ఛాంపియన్ సినిమాలోనూ నటించాడు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్టాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషిస్తూ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో రచ్చ రవి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. చిరంజీవి గారికి వీరాభిమాని అయిన రచ్చ రవి, ఇంట్లో నుండి పారిపోయి సినిమా రంగంలోకి వచ్చానని తెలిపాడు. తన కెరీర్ తొలినాళ్లలో బ్రహ్మానందం గారిని కలిసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. బ్రహ్మానందం గారు తన ఇంటిని వాస్తు ప్రకారం చూసి ఇప్పించారని, అది తన జీవితంలో ఒక మలుపు అని రవి పేర్కొన్నారు.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు.ఆర్థికంగా ఎప్పుడూ ఇబ్బందులు పడే స్థాయికి రాలేదని ఆయన అన్నాడు. జబర్దస్త్ నుండి బయటకు రావడానికి గల కారణాలను వివరిస్తూ, మల్లెమాలలో ఎవరూ శాశ్వతం కాదని, మల్లెమాల మాత్రమే శాశ్వతం అని రవి అన్నారు. టీమ్ లీడర్ గా వచ్చే రెమ్యూనరేషన్ సరిపోక, సినిమా వైపు వచ్చానని పరోక్షంగా తెలియజేశారు. మల్లెమాల డబ్బులతో కాకుండా, సినిమా డబ్బులతోనే ప్లాట్ కొనుగోలు చేశానని రచ్చ రవి స్పష్టం చేశారు. జీవితం అంటే ఏమిటో నేర్చుకున్నానని, తన ఆర్థిక మూలాలు చాలా చిన్నవని, తండ్రి చిన్న డ్రైవరు, తల్లి ఇంట్లో ఉంటుందని చెప్పుకొచ్చాడు.

# అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా



పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలతో పాపులర్ అయ్యింది అందాల ముద్దుగుమ్మ దివి. మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాలో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత బిగ్ బాస్ గేమ్ షోలో ఛాన్స్ అందుకుంది. బిగ్ బాస్ షోలో ఈ అమ్మడు తన ఆటతో ఆకట్టుకుంది. అలాగే ఈ అమ్మడు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత దివికి వరుస అవకాశాలు వస్తాయని అంతాఅనుకున్నారు కానీ అలా జరగలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాతో బిజీగా గడుపుతుంది. కాగా గతంలో దివి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకుంది.మహేష్, పవన్ కళ్యాణ్ అలా.. ప్రభాస్ ఇలా..! స్టార్ హీరోల గురించి ప్రభాస్ శ్రీను ఏమన్నారంటేఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో నటి దివి తన గత ప్రేమకథ గురించి, అది బ్రేకప్ కావడానికి గల కారణాలను పంచుకుంది. బీటెక్, ఎంటెక్ చదువుకునే రోజుల్లో మొదలైన ఆ ప్రేమ బంధం ఆనందంగా, అన్యోన్యంగా సాగిందని దివి తెలిపింది. ఇరువురి కుటుంబాలు వారి పెళ్లికి అంగీకరించారు కూడా. కానీ అదే సమయంలో ఒక విషాదకర ఘటన వారి జీవితాలను ఊహించని మలుపు తిప్పిందని ఆమె తెలిపింది. దివి ప్రియుడి తమ్ముడు ఆకస్మికంగా మరణించడం వారి బంధంపై తీవ్ర ప్రభావం చూపింది. ఆ సమయంలో తన ప్రియుడు ఊరిని వదిలి హైదరాబాద్ రాలేకపోవడం ఒక కారణమైతే, దివి లాంటి హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన అమ్మాయిని తన ఊరిలో బంధించడం కరెక్ట్ కాదని అతను భావించాడని దివి తెలిపింది. భవిష్యత్తులో దివి కష్టపడకూడదని అతను బ్రేకప్ నిర్ణయం తీసుకున్నాడని దివి తెలిపింది.ఆ టైంలో చనిపోతా అనుకున్నా.. ఆయనే సాయం చేశారు.. ఎమోష్నలైన పోసాని ఆ సమయంలో తన ప్రియుడు అడిగి ఉంటే, అన్ని వదిలిపెట్టి ఊరికి వెళ్లేదాన్నని దివి చెప్పుకొచ్చింది. ఈ సంఘటన తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, తన ప్రియుడి తమ్ముడు తన కళ్ల ముందే మలేరియా బారిన పడి మరణించాడని దివి తెలిపింది. తన లవర్ తమ్ముడు చనిపోయిన సమయంలో.. న్ని చూసుకున్నాను అని తెలిపింది. పెళ్లికాని ఇంటి బయటే కూర్చుని దివి ఎమోషనల్ అయ్యింది. ప్రస్తుతం తన మాజీ ప్రియుడు పెళ్లి చేసుకుని సంతోషంగా ఉన్నాడని, అతడి భార్య చాలా మంచిదని, పిల్లలు కూడా ఉన్నారని దివి ఆనందం వ్యక్తం చేశారు. తమకి నచ్చిన వాళు ళ సంతోషంగా ఉంటే లైఫ్ బాగుంటుందని తెలిపింది. నా బాయ్‌ఫ్రెండ్ కానీ, నా లవర్ కానీ, నా పెళ్లైన హస్బెండ్ కానీ నాకు కావాల్సిన క్వాలిటీ ఏదంటే హి షుడ్ బి మై బెస్ట్ ఫ్రెండ్. ఏదైనా చెప్పుకోగలగాలి. నాకు కడుపునొప్పి వస్తుంది, లేదా నాకు ఇలా ఉంది, నాకు అలా ఉంది అంటే తను అర్థం చేసుకోగలగాలి. అలాంటి పర్సన్ అయితే చాలు నాకు అని చెప్పుకొచ్చింది దివి.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209, Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com